ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -102 | పేజీలు - 08 | వెల - 03/- | బుధవారం 23 జూలై 2025

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

# మాకు ఏది అవసరమో అదే చేస్తాం

- : ఈయూ ఆంక్షలపై భారత్ స్పందన
- రష్యా నుంచి క్రూడ్ దిగుమతి చేసుకుంటున్న భారత్
- ఇటీవలే అమెరికా హెచ్చరిక
- ఇప్పుడు అదే బాటలో యూరోపియన్ యూనియన్
- జాతీయ ప్రయోజనాలే ముఖ్యమన్న భారత్

2లో.



# నకిలీ ఓటర్లను తొలగించడం కోసమే

- ఎస్ఐఆర్‌పై వివరణ ఇచ్చిన ఎన్నికల సంఘం
- ఎస్ఐఆర్ నకిలీ ఓటర్లను జాబితా నుంచి తొలగించడం కోసమేనన్న ఈసీ
- సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన ఈసీ
- ఎస్ఐఆర్‌ను కొన్ని మీడియా సంస్థలు తప్పుగా చిత్రీకరిస్తున్నాయన్న ఈసీ



2లో.

# శాటిలైట్ సర్వే ద్వారా పంట వివరాలు...!!

- సీఎం చంద్రబాబు ఆదేశాలు
- వ్యవసాయం, అనుబంధ రంగాలపై సమీక్ష
- నాలుగు గంటల పాటు లోతైన చర్చ
- శాటిలైట్ సర్వే ఫలితాలు బాగున్నాయన్న చంద్రబాబు
- ఈ సమాచారాన్ని క్షేత్రస్థాయి డేటాతో సరిపోల్చాలని సూచన
- 'కోకో ముంజ్'పై ప్రశంసలు




అమరావతి,**జులై 22 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమగ్ర చర్యలు చేపట్టారు. మంగళవారం సచివాలయంలో వ్యవసాయం, అనుబంధ రంగాలపై నిర్వహించిన సమీక్షలో ఆయన శాటిలైట్ సర్వే ద్వారా పంటల వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం భలభద్రాపురంలో చేపట్టిన శాటిలైట్ సర్వే ఫలితాలు సమగ్ర సమాచారాన్ని అందించాయని, ఈ సమాచారాన్ని క్షేత్రస్థాయి డేటాతో సరిపోల్చాలని సూచించారు. ఒకే ప్రాంతంలో ఒకే తరహా పంటల సాగుకు రైతులకు మార్గదర్శనం అందించాలని, రైతు సేవా కేంద్రాల ద్వారా నిరంతర సహకారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారుమిగతాది 2లో...

# ధన్‌ఖడ్ స్థానంలో ఎవరు..?

- రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్‌పై దృష్టి
- బీహార్ ఎన్నికల నేపథ్యంలో కలిసివచ్చే ఛాన్స్
- ధన్ ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ,,**జులై 22 (రిపబ్లిక్ న్యూస్)**
ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఆమోదం తెలిపారు. ఆయన రాజీనామా వెంటనే అమలులోకి వస్తుందని ప్రకటించారు. ఈ మేరకు ధన్ ఖడ్ రాజీనామాను ఆమోదిస్తున్నట్లు సంతకం చేసి లేఖను హోంశాఖకు పంపించారు. కాగా, సోమవారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కాగా చైర్మన్ హోదాలో జగదీప్ ధన్ ఖడ్ రాజ్యసభ కార్యక్రమాలను సజావుగా నిర్వహించారు. తొలిరోజు కార్యకలాపాలు ముగిసి సభ మంగళవారానికి వాయిదా పడిన తర్వాత ధన్ ఖడ్ తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు. అనారోగ్య కారణాల వల్ల ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు.మిగతాది 2లో...



# తోతాపూరి మామిడి రైతులకు తీపికబురు


- క్వింటాకు రూ.1,490 ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం
- 50:50 నిష్పత్తిలో కేంద్రం, ఏపీ రాష్ట్రం మద్ధతు ధరను చెల్లించనున్నాయి
- నేరుగా రైతుల ఖాతాల్లో జమ కానున్న నగదు
- ఫలించిన మంత్రి అచ్చెన్నాయుడు కృషి



**- అమరావతి జూలై 22( రిపబ్లిక్ న్యూస్) :**
తోతాపూరి మామిడి రైతుల పక్షాన కూటమి ప్రభుత్వం నిలబడిన విషయం తెలిసిందే. ఈ సంవత్సరం అత్యధిక దిగుబడి రావడంతో మామిడి ధర తగ్గుముఖం పట్టింది. ఈ విషయాన్ని ముందే గ్రహించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చిత్తూరు జిల్లాలో విస్తృతంగా పర్యటించి రైతులతో, పల్ప్ ఫ్యాక్టరీ ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను సేకరించారు. దిగుబడి ఎక్కువ ఉండటంతో మామిడి పంటను పల్ప్ ఫ్యాక్టరీలు తక్కువ ధరకు అడుగుతున్నారని తెలుసుకున్న మంత్రి అచ్చెన్నాయుడు వెంటనే ఈ సమస్యను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు పల్ప్ ఫ్యాక్టరీలుమిగతాది 2లో...

# మద్యనిషేధం పేరుతో దోపిడీ

- వైసిపి హయాంలో ఏరులై పారిన అక్రమ మద్యం
- నిధులు దోచుకుని...ప్రజల ప్రాణాలు మింగేశారు
- రప్పారప్పా అని బెదిరిస్తే..బెదిరే వారు లేరు
- బదిరింపు రాజకీయాలను జగన్ మానాలి
- మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



అమరావతి,**జులై 22 (రిపబ్లిక్ న్యూస్)**
మద్యం నిషేధిస్తామని చెప్పిన జగన్.. అధికారంలోకి వచ్చి ఏం చేశారని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం మద్యం ఏరులై పారించిందని ఆరోపించారు. మద్య నిషేధం నినాదంతో అధికారంలోకి వైసీపీ వచ్చిందని.. కానీ ఆ హామీని జగన్ మర్చిపోయారని మండిపడ్డారు.మిగతాది 2లో...




# తెలంగాణలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్

- భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ
- కొన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్, మరికొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాలి


- లక్ష్యలు నెరవేరేలా కలెక్టర్లు కృషి చేయాలి
- పథకాల ఫలితాలు అందేలా క్షేత్రస్థాయి చర్యలు
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు మంత్రుల ఆదేశం

హైదరాబాద్,అమరావతి,**జులై 22 (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా మిగతాది 2లో...



# తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల

హైదరాబాద్,**జులై 22 (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ఫలితాలు రిలీజ్ అయ్యాయి. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా సచివాలయంలో ఫలితాలను విడుదల చేశారు. జూన్ 18 నుంచి 30వ తేదీల మధ్య ఆన్‌లైన్ మోడ్‌లో పరీక్షలు జరిగాయి. టెట్ పరీక్షకు మొత్తం 1,37,429 మంది హాజరయ్యారు. కాగా, కేవలం 33.98 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. 30,649 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.



# మాకు ఏది అవసరమో అదే చేస్తాం

**: ఈయూ ఆంక్షలపై భారత్ స్పందన**

న్యూఢిల్లీ,,**జులై 22 (రిపబ్లిక్ న్యూస్)**
యూరోపియన్ యూనియన్ (ఈయూ) ఆంక్షలు మరియు పాశ్చాత్య దేశాల ఒత్తిడి ఉన్నప్పటికీ, రష్యా నుంచి చమురు దిగుమతులపై భారతదేశం తన వైఖరిని స్పష్టం చేసింది. భారతదేశం తన ఇంధన భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ నొక్కిచెప్పారు. ప్రజలకు ఇంధన భద్రత కల్పించాలనే భారతదేశ నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు, ముఖ్యంగా యూరోపియన్ భద్రతా సంక్షోభం నేపథ్యంలో ప్రపంచ ఇంధన మార్కెట్లో ద్వంద్వ ప్రమాణాలకు వ్యతిరేకంగా హెచ్చరించారు. మాకు ఏది అవసరమో అది చేస్తాం అని మిస్రీ స్పష్టం చేశారు.
రష్యా నుంచి ముడిచమురును శుద్ధి చేసి, దాన్నుంచి వచ్చిన ఇంధనాలను, జెట్ ఫ్యూయల్ ను యూరప్‌కు ఎగుమతి చేసే భారత్, టర్కీ, యూఏఈ వంటి దేశాలపై యూరోపియన్ యూనియన్ విధించిన కొత్త ఆంక్షలు ప్రభావం చూపుతాయని అంచనా. ఇప్పటికే, భారతదేశం నుంచి యూరప్ దేశాలకు పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులలో గణనీయమైన తగ్గుదల నమోదైంది.
ఇటీవల అమెరికా కూడా రష్యా చమురును దిగుమతి చేసుకుంటే తీవ్ర ఆర్థిక పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని భారతదేశం, చైనా, బ్రెజిల్ వంటి దేశాలను హెచ్చరించింది. ఈ పరిణామాలు భారతదేశం తన ఇంధన అవసరాలను తీర్చడానికి రష్యా చమురుపై ఆధారపడటం కొనసాగిస్తుందని స్పష్టం చేసింది. జాతీయ ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యత అని తన వైఖరిని పునరుద్ఘాటించింది.

# నకిలీ ఓటర్లను తొలగించడం కోసమే

**ఎస్ఐఆర్‌పై వివరణ ఇచ్చిన ఎన్నికల సంఘం**

న్యూఢిల్లీ,,**జులై 22 (రిపబ్లిక్ న్యూస్)**
నకిలీ ఓటర్లను జాబితా నుంచి తొలగించడమే లక్ష్యంగా ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం చేపట్టామని, దీనివల్ల ఓటర్లకు ఎలాంటి నష్టం ఉండదని ఎన్నికల సంఘం (ఈసీ) స్పష్టం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో ఈసీ కౌంటర్ దాఖలు చేసింది.
సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై నిన్న ఈసీ కౌంటర్ దాఖలు చేసింది. బీజేపీ, దాని మిత్రపక్షాలకు లబ్ధి చేకూరే విధంగా బీహార్ ఓటర్ల జాబితాలో మార్పులు చేశారన్న ప్రతిపక్షాల ఆరోపణలను ఈసీ మరోమారు తోసిపుచ్చింది. ఈసీ తన రాజ్యాంగ బాధ్యతలను నిర్వర్తిస్తోందని తెలిపింది. అయితే, కొన్ని మీడియా సంస్థలు మాత్రం ఎస్ఐఆర్?ను తప్పుగా చిత్రీకరిస్తున్నాయని సుప్రీంకోర్టు దృష్టికి ఈసీ తీసుకొచ్చింది.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. ఎస్ఐఆర్?ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.అయితే, ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఎన్నికల సంఘం జారీ చేసిన ఐడీ కార్డును పరిగణలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది. ఈసీని అనుమానించడానికి ఏమీ లేదని, ఈ అంశంపై మరింత విచారణ జరగాల్సి ఉన్నందున విచారణను ఈ నెల 28వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు సుప్రీంకోర్టు పేర్కొంది.

# తెలంగాణలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్

**భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ**

హైదరాబాద్ ,**జులై 22 (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో హైదరాబాద్ నగరంతో సహా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.రాష్ట్రంలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వాతావరణ శాఖ సంచాలకురాలు డాక్టర్ నాగరత్న తెలిపారు. కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు.ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్లు ఆమె వెల్లడించారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాలి

తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు,కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి తదితరులు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని,క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ- సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీ పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ పక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు- చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హు÷నై ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో
లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమ్గో÷నై దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యకార్యదర్శులు నదీమ్, ఎన్. శ్రీధర్, దానకిషోర్, నవీన్‌మిట్టల్, యోగితారాణా, క్రిస్టినా చొంగ్తూ, కార్యదర్శులు లోకేశ్‌కుమార్, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, విపి గౌతమ్, పిసిసిఎఫ్ సువర్ణ, ఇ.శ్రీధర్, సృజన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ధన్‌ఖడ్ స్థానంలో ఎవరు..?

**(మొదటి పేజీ తరువాయి)**
ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆయన రాజీనామా లేఖను సమర్పించారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని రాష్ట్రపతిని కోరారు. కాగా, ఉపరాష్ట్రపతితో పాటు పలు పదవులు నిర్వర్తించిన జగదీప్ ధన్ ఖడ్ దేశానికి ఎంతో సేవలందించారని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. ధన్ ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ముర్ము ఆమోదం తెలిపిన తర్వాత ప్రధాని మోదీ ఈ మేరకు ట్వీట్ చేశారు.
ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. మరో రెండేండ్ల పదవీ కాలం ఉన్నప్పటికీ ఆయన కుర్చీని ఖాళీచేశారు. ఆరోగ్య కారణాలను పేర్కొంటూ రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. ఈనేపథ్యంలో తదుపరి ఉపరాష్ట్రపతి ఎవరనే అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతున్నది. అధికార పార్టీ పలువురి పేర్లను పరిశీలిస్తున్నట్లు- తెలుస్తున్నది. బీజేపీతోపాటు- ఎన్డీయే పక్షాలకు చెందిన నేతనూ ఈ పదవి దక్కనుందని సమాచారం. ఈ నేపథ్యంలో జనతాదళ్ (యునై-టెడ్) ఎంపీ, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నది. త్వరలో బీహార్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో అదే రాష్ట్రానికి చెందిన హరివంశ్‌ను ఇందుకు ఎంపిక చేసే అవకాశం ఉందని అంటున్నారు. రాజకీయంగా అ అవకాశాన్ని మోడీ ఉపయోగించుకునే తీరుతారని అంటున్నారు. బీహార్‌కు చెందిన హరివంశ్‌కు రాజకీయాలలో అనుభవజ్ఞునిగా పేరున్నది. ఉన్నత విద్యావంతుడిగా పేరుపొందారు. ఆయన తొలిసారి 2014లో రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆర్థికశాస్త్రంలో పీజీ చేసియన ఆయన జర్నలిజ్యంలో డిప్లొమా అందుకున్నారు. రాజకీయాల్లోకి రాకముందు చాలా ఏండ్లు జర్నలిస్టుగా పనిచేశారు. ప్రభుత్వ బ్యాంకులో ఉద్యోగం వచ్చినప్పటికీ జర్నలిజంపై మక్కువతో 'ధర్మయుగ్'లో సబ్ ఎడిటర్‌గా కెరీర్ ప్రారంభించారు. రవివర్, ప్రభాత్ ఖబర్ వంటి ప్రముఖ ప్రింట్ మీడియా సంస్థల్లో పనిచేశారు. ప్రభాత్ ఖబర్‌కు చీఫ్ ఎడిటర్‌గానూ వ్యవహరించారు. మాజీ ప్రధాని చంద్రశేఖర్‌కు సలహాదారుగా పనిచేసిన ఆయన.. ఆ ప్రభుత్వం కూలిపోవడంతో మళ్లీ జర్నలిజంలోకి వచ్చేశారు. నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీ(యూ) నుంచి తొలిసారి ఎంపీగా ఎన్నికయ్యారు. 2020 నుంచి రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు కూడా ఉండనుండటంతో హరివంశ్‌నే ఉపరాష్ట్రపతిగా ఎన్డీయే ప్రభుత్వం నియమించే అవకాశాలు అధికంగా ఉన్నాయి.

# శాటిలైట్ సర్వే ద్వారా పంట వివరాలు...!!

**(మొదటి పేజీ తరువాయి)**
ల్యాండ్ రీసర్వే తర్వాత రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనతో పాటు వ్యవసాయ రికార్డుల నవీకరణ కూడా చేపట్టాలని స్పష్టం చేశారు. సమీక్షలో నాలుగు గంటలకు పైగా లోతైన చర్చ జరిగింది. రైతులకు మేలు చేసే సూచనలతో పాటు, జలవనరుల శాఖ అధికారులతో నీటి నిర్వహణపై మార్గదర్శకాలు జారీ చేశారు. అన్ని కాలువల ద్వారా నీటిని చిట్టచివరి ఆయకట్టు వరకు విడుదల చేయాలని, నాగార్జున సాగర్ కుడికాలువ ద్వారా గుంటూరు ప్రాంతానికి సాగునీరు అందించాలని ఆదేశించారు. సాగునీటి సంఘాలతో త్వరలో వర్చువల్ సమావేశాలు నిర్వహించి నేరుగా సంప్రదింపులు జరిపేందుకు సీఎం సిద్ధమయ్యారు.ఏఐ చాట్ బోట్‌తో రైతులకు సహకారం: పంటల ప్రణాళిక, విలువ జోడింపు, సాంకేతిక సహకారం కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాట్ బోట్‌ను వినియోగించాలని సీఎం సూచించారు. 47.41 లక్షల మంది రైతుల ఈకేవైసీ 'అన్నదాత సుఖీభవ' పథకం కింద పూర్తయిందని అధికారులు తెలిపారు. ఇ-పంట ద్వారా అర్హులను గుర్తించి, ప్రతి రైతుకు ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రకృతి సేద్యం, ఆర్గానిక్ సర్టిఫికేషన్‌పై దృష్టి: ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం వల్ల భూసారం తగ్గుతోందని, రైతులకు సరైన మార్గదర్శనం ద్వారా వీటిని నియంత్రించాలని సీఎం సూచించారు. ప్రకృతి సేద్యం, ఆర్గానిక్ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని, ఆర్గానిక్ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ ఇవ్వడం ద్వారా జపాన్, తైవాన్ వంటి దేశాలకు ఎగుమతులు సాధ్యమవుతాయని తెలిపారు. టాటాతో ఒప్పందం ద్వారా ఈ ప్రక్రియను వేగవంతం చేయనున్నారు. ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్మెంట్, డ్రోన్ల వినియోగం ద్వారా పురుగుమందుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు.మొబైల్ రైతు బజార్లు, సూక్ష్మ సేద్యం: నగరాల్లో అపార్ట్‌మెంట్ల వద్ద మొబైల్ రైతు బజార్ల ఏర్పాటుతో ఉత్పత్తులను నేరుగా విక్రయించేలా చర్యలు తీసుకోవాలని, 30 రోజుల్లో కార్యాచరణ రూపొందించాలని సీఎం ఆదేశించారు. సూక్ష్మ సేద్యం ద్వారా ఉద్యాన పంటల సాగును విస్తరించాలని, రాయలసీమలో కాలువలతో పాటు మైక్రో ఇరిగేషన్‌ను ప్రోత్సహించాలని సూచించారు. మత్స్య, పశుసంపద రంగాలకు ప్రాధాన్యత: మత్స్యకారులకు సముద్ర మత్స్య సంపద వివరాలను యాప్ ద్వారా అందించాలని, సీవీడ్ సాగును ప్రోత్సహించాలని సీఎం సూచించారు. ఆక్వా ఉత్పత్తుల నాణ్యతపై రాజీ లేకుండా, అంతర్జాతీయ ప్రమాణాలు పాటించే రైతులకు సబ్సిడీలు అందించాలని ఆదేశించారు. పశు సంపద రంగంలో 15 శాతం వృద్ధిని లక్ష్యంగా నిర్దేశించారు.'కోకో ముంజ్'పై ముఖ్యమంత్రి ప్రశంసలు: కొబ్బరితో తయారు చేస్తున్న 'కోకో ముంజ్' సంస్థ ఉత్పత్తులను పరిశీలించిన ముఖ్యమంత్రి... సంస్థ ప్రతినిధిని అభినందించారు. ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయం-అనుబంధ రంగాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# మద్యనిషేధం పేరుతో దోపిడీ

**(మొదటి పేజీ తరువాయి)**
అనేక మందికి నాసిరకం మద్యంతో లివర్ దెబ్బ తిని ప్రాణాలు కోల్పోయారని చెప్పుకొచ్చార.మంగళవారం పవన్ మీడియతో మాట్లాడుతూ.. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ సచివాలయంలో పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. జనసేన పార్టీ కార్యాలయానికి అనేక మంది బాధితులు వచ్చారని.. ఇప్పుడు మద్యం కుంభకోణంలో అనేక మంది అరెస్టు అవుతున్నారని తెలిపారు. ఒకవైపు నిధులు తినేశారు.. మరోవైపు జనం ప్రాణాలు తీశారని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. అయినా ఇంకా బెదిరింపుల ధోరణితో జగన్, వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని పవన్ కల్యాణ్ ఫైర్ అయ్యారు. ఇటువంటి కాగితపు బెదిరింపులకి ఎవరూ భయపడరని.. ఇలాంటి తాటాకు చప్పుళ్లు చాలా చూశామని హెచ్చరించారు. ఎన్నో పోరాటాలు చేసి ఇక్కడ నిలబడ్డామని... ఇంతటి ప్రజాతీర్పుతో అధికారంలోకి వచ్చామని ఉద్ఘాటించారు. అవినీతి, అడ్డగోలుగా వ్యవహరించి కూడా ఇంకా ఎందుకు అరుస్తున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వారి అరుపులను పట్టించుకోదని చెప్పుకొచ్చారు. వాళ్లు రప్పా రప్పా అంటే తాము మెడలు కోయించు కోవడానికి సిద్ధంగా లేమని హెచ్చరించారు. వాళ్లు కోస్తామంటే తాము మరోవైపు నుంచి మెడ చూపిస్తామా..అని ప్రశ్నించారు. ఇక్కడ ఎవరూ అంత తేలికగా లేరని పవన్ కల్యాణ్ వార్నింగ్ ఇచ్చారు. రాజధాని అమరావతి భూ సమీకరణపై తన నిర్ణయాన్నిఇప్పటికే సీఎం చంద్రబాబుకి చెప్పానని.. సీఎం కూడా తన అభిప్రాయంతో ఏకీభవించారని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. అందరిని ఒప్పించి వాళ్లను కూడా భాగస్వాములుగా చేసి ముందుకు వెలుదామని చెప్పానని.. అందుకు సీఎం కూడా ఒప్పుకున్నారని తెలిపారు. మనం అమరావతి ఏకైక రాజధాని అని చెప్పి అధికారంలోకి వచ్చామని గుర్తుచేశారు. అందుకనే వివాదాలు చేయకూడదని చెప్పానని అన్నారు. తమ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమని ఉద్ఘాటించారు. మంచి సినిమా కథలు వస్తే నిర్మాతగా వ్యవహరిస్తానని.. ఈ అంశాలన్నీ కూడా సీఎం చంద్రబాబుకు కూడా చెప్పానని గుర్తుచేశారు. సీఎంకు చెప్పిన అనంతరేమే సినిమాల గురించి నిర్ణయాలు తీసుకున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# తోతాపూరి మామిడి రైతులకు తీపికబురు

**(మొదటి పేజీ తరువాయి)**
కేజీ మామిడిని 8 రూ కొనాలని, 4 రూ సబ్సిడీ రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తుందని తెలిపారు. కేజీ 12 రూ చొప్పున రైతులకు అందచేసే విధంగా చర్యలు తీసుకున్నారు. కొద్ది రోజుల క్రితం ఢీల్లీ పర్యటనకు వెల్లిన మంత్రి అచ్చెన్నాయుడు కేంద్ర వ్యవసాయ శాఖ మం త్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను కలసి తోతాపూరి మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించి సబ్సీడి నగదులో 50:50 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగదును చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

**మామిడి రైతులకు అండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు**

మంత్రి అచ్చెన్నాయుడు అభ్యర్ధనని పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం మంగళవారం తోతాపూరి మామిడి క్వింటాకు రూ. 1,490 ను కేంద్రం ప్రకటించింది. 50:50 నిష్పత్తిలో కేంద్రం, ఏపీ రాష్ట్రం మద్ధతు ధరను చెల్లించనున్నాయి. నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ కానుంది. ఈ విషయం పట్ల తోతాపూరి మామిడి రైతులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. రైతుల పక్షాన నిలబడిన కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబునాయుడు కి, మంత్రి అచ్చెన్నాయుడు కి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

**హర్షం వ్యక్తం చేసిన మంత్రి అచ్చెన్నాయుడు**

తోతాపూరి మామిడి క్వింటాకు రూ. 1,490 ను కేంద్రం ప్రకటించడం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. మామిడి రైతుల నష్టం రాకూడదని ముందుగానే గ్రహించి కేజీ మామిడిని 12 రూ లకు కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేజీ మామిడికి 4 రూ సబ్సిడీ ని అందచేశామని అన్నారు. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో పోలిస్తే మెరుగైన ధరను మామిడి రైతులకు ఏపీ ప్రభుత్వం అందచేసిందని తెలిపారు. మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిన సీఎం చంద్రబాబునాయుడు , కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ లకు మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిల్లాలు, మండలాల పేర్ల మార్పు

**మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు**

అమరావతి,**జులై 22 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దులు, పేర్లు మార్పులు, చేర్పుల కోసం ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. దీనికి సంబంధించి అధ్యాయనం కోసం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు- చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏడుగురు మంత్రులతో ఉప సంఘాన్ని నియమించింది. మంత్రి వర్గ ఉప సంఘం కన్వీనర్‌గా రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో వెల్లడించింది. పరిపాలన సౌలభ్యం కోసం



తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేయాలని ఉత్తర్వుల్లో ప్రభుత్వం తెలిపింది. ఇక, జిల్లా రెవెన్యూ డివిజన్, మండల సరిహద్దుల మధ్య దూరాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఏపీ ప్రభుత్వం సూచించింది. సరిహద్దులు నిర్ణయించే ముందు స్థానిక ప్రాంతం చారిత్రక, సాంస్కృతిక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. సామాజిక, ఆర్థిక, అభివృద్ధి కోసం అంతరాలు లేని విధంగా ప్రాంతాలను నిర్దేశిరచాలని చెప్పుకొచ్చింది. అలాగే, జనాభా సంఖ్య, భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని సరిహద్దులు నిర్ణయించాలని తెలిపింది. సరిహద్దులు, పేర్లపై ప్రజలు, ప్రజానిధుల నుంచి వచ్చిన సూచనలు, అభ్యంతరాలనూ పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొనింది.

# టిడ్కో గృహాల అభివృద్ధికి చర్యలు చేపట్టండి

**-నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్**

**కర్నూల్లో ప్రతినిధి జులై 22-(రిపబ్లిక్ న్యూస్)**
టిడ్కో గృహాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జగన్నాథ గట్టుపై ఉన్న టిడ్కో గృహాలను పరిశీలించి, నివాసితులతో మాట్లాడారు.



విద్యుత్ దీపాలు, రేషన్ దుకాణం, బస్సు సౌకర్యం, పోలీస్ ఔట్ పోస్ట్, ప్రాథమిక పాఠశాల, సచివాలయం, అర్బన్ హెల్త్ సెంటర్‌లను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా, సదరు సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, టిడ్కో ఈఈ సూర్యనారాయణ, డిఈఈ రవి గుప్తా, స్పెషలిస్ట్ అధికారులు పెంచలయ్య, మధు, ఏఈ ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు మొదటి మూడు నెలలు చాలా ప్రాముఖ్యమైనవి.. బుడ్డా శైలజ

**వ్యాయామం ,పౌష్టికాహారం తప్పనిసరి.**

**వెలుగోడు జులై 22 రిపబ్లిక్ న్యూస్**
ప్రతి గర్భిణీ స్త్రీకి మొదటి మూడు నెలలు చాలా ప్రాముఖ్యమైనదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకురాలు బుడ్డా శైలజ అన్నారు. గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం వ్యాయామం రెండు ముఖ్యమైన వని ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్ వృశాలి అన్నారు. మంగళవారం నాడు వెలుగోడు పట్టణ ఎస్సార్ ఫంక్షన్ హాల్ లో ఆర్య జనని స్వామి వివేకానంద భావాల స్ఫూర్తితో వెలుగోడు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సహజ మరియు సుఖ ప్రసవం ఆరోగ్యవంతమైన శిశు జననం కోసం పాటించవలసిన ఆరోగ్య సూత్రాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సు ముఖ్య అతిథులుగా క్లినికల్ సైకాలజిస్ట్ వృశాలి యోగా నిపుణులు మాధవి విషయ నిపుణులు నిహారిక ఐ సి డి ఎస్ సిపిడిఓ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు పాటించవలసిన జాగ్రత్తలను ఆహార నియమాలను వ్యాయామం స్క్రీన్ ద్వారా చూపించడం జరిగింది. అనంతరం ముఖ్య అతిధులు గర్భిణి స్త్రీలు ఎటువంటి ఒత్తిడి లకు లోను కాకుండా ఆహార నియమాలను పాటిస్తూ యోగా కార్యక్రమం చేపట్టినట్టయితే ఆరోగ్యకరమైన సహజ సుఖ ప్రసవం అవుతుందన్నారు. అనంతరం మహిళలకు పౌష్టికాహార కిట్టును అందజేశారు. ఈ అవగాహన సదస్సుకు సుమారు 150 మంది గర్భిణీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అన్నారపు సీతమ్మ, చంద్రా రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎల్లాల కృష్ణుడు, రాఘవయ్య, సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



గర్భిణీ మహిళలకు పౌష్టికాహార కిట్టు అందజేస్తున్న బుడ్డా శైలజ

# ఘనంగా డిఈఎఫ్ వేడుకలు

**దివ్యాంగులకు అండదండలు అంధించడమే మా ధ్యేయం.!**

**డిఈఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు మల్లేల ఆల్ఫ్రెడ్ రాజు, సెక్రెడ్ సంస్థ డైరెక్టర్ తిప్పన్న**



**కర్నూలు ప్రతినిధి జులై 22 (రిపబ్లిక్ న్యూస్ )**కర్నూలు పట్టణంలో "శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం" లో డిఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బి సి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర "దివ్యాంగుల సాధికారత ఫోరం" (డిఈఎఫ్) ఆవిర్భావ దినోత్సవ సభ కు ముఖ్య అతిథులుగా డిఈఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు మల్లేల ఆల్ఫ్రెడ్ రాజు, సెక్రెడ్ సంస్థ డైరెక్టర్ తిప్పన్న, జిల్లా ప్రెస్ ఎపిడబ్ల్యుజే అధ్యక్షులు ఈ నాగరాజు గౌడ్, దివ్యాంగుల ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ క్రిష్ణుడు, టిడిపి దివ్యాంగుల విభాగం సెక్రటరీ నీలా జోజిబాబు తదితరులు హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ దివ్యాంగుల సాధికారిక కోసం వారి యొక్క జీవిత వెలుగుల కోసం ఎప్పుడూ వెన్నంటి ఉంటామని తగిన సహాయ, సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో డిఈఎఫ్ అధ్యక్షులు బి సి నాగరాజు, ప్రధాన కార్యదర్శులు ఎం. శివశంకర్, కె ఈరన్న, ఉపాధ్యక్షులు కమతం వెంకటేశ్, కోశాధికారి ఆదిశేషయ్య, సలహాదారులు రామాంజనేయులు మాట్లాడుతూ కచ్చితంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం 2016-వికలాంగుల హక్కుల చట్టాన్ని అమలు చేయవలసిన ఆవశ్యకత ఎంతో ఉందని, ఈ 2016 చట్టాన్ని అమలు చేసినప్పుడే మా జీవితాలు వికసిస్తాయని పేర్కొన్నారు అలాగే మా దివ్యాంగులకు సంబంధించిన సామాజిక హక్కుల కోసం చట్టాల కోసం రాయితీ రిజర్వేషన్ల కోసం ఎప్పుడు పోరాడుతూనే ఉంటుందని ఆటు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులకు ఇటు దివ్యాంగులకు ఓ వారధిలా నిలుస్తుందని, రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామస్థాయి దగ్గర నుంచి మండల స్థాయి వరకు డిఈఎఫ్ ను బలపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలోని వివిధ మండలాల డిఈఎఫ్ కార్యవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల తనిఖీ చేసిన ఆర్డిఓ. భరత్ నాయక్





**దేవరకొండ జులై 22 (రిపబ్లిక్ న్యూస్)** దేవరకొండ నందు పత్తికొండ ఆర్డీఓ. భరత్ నాయక్ గారు దేవరకొండ ఎమ్మార్వో రామాంజనేయులు గారు ఎరువుల దుకాణాల తనిఖీని చేయడం జరిగింది ఎరువులు వాటి బిల్లు బుక్కు , స్టాక్ రిజిస్టర్ స్టాక్ బోర్డు చూడడం జరిగినది ప్రతి ఫర్టిలైజర్ షాప్ డీలర్లు ఎరువులను అందుబాటులో ఉంచుకోవాలి అలాగే ప్రతి రైతు కు బిల్లు ఇవ్వవలెను మరియు మద్దతు ధరకు ఎరువులను విక్రయించవలెను లేనియెడల ఫర్టిలైజర్ షాప్ పైన చర్యలు తీసుకోబడును ఈ కార్యక్రమంలో ఆర్ఐ విజయ్ భాస్కర్ ,వీఆర్వో, రంగన్న, మల్లికార్జున, అబ్దుల్ సలాం పాల్గొన్నారు

# మార్క్ ఫెడ్ ద్వారా మద్దతు ధరతో పొగాకు విక్రయించాలి

**: యూరియా కొరత రాకుండా చూడాలి : దనార్జనే ధ్యేయంగా నడుస్తున్న సిడ్స్, పెస్టిసైడ్స్ షాప్ ల పై విచారణ చేయాలి**

**: డి ఏ ఓ పిర్యాదు చేసిన సీపిఐ, ఏపి రైతుసంఘం నాయకులు**

**నందికొట్కూరు , జులై 22, (రిపబ్లిక్ న్యూస్) :** నందికొట్కూరు నియోజకవర్గం లో దాదాపు వేలాది మంది రైతులు పొగాకు పంట సాగు చేశారని ఇప్పటికే 10 వేల కింటాల పొగాకు ఏ కంపెనీ వారు విక్రయించక రైతుల దగ్గరే ఉందని మార్క్ ఫెడ్ ద్వారా మద్దతు ధరతో వెంటనే విక్రయించాలని సీపీఐ జిల్లా నాయకులు ఎం రమేష్ బాబు,ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, జూపాడు బంగ్లా సీపీఐ కార్యదర్శి శ్రీనులు జిల్లా వ్యవసాయ అధికారికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు రైతుల పట్ల అధికారులు నిర్లక్ష్యం చేస్తే తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని,ఇప్పటికే పెట్టుబడులు పెట్టి అప్పుల ఊబిలో కురుకుపోయారని రైతులు ఆందోళన



చేస్తున్న కూడా ప్రభుత్వ అధికారులు పాలకులు పట్టించుకోవడం లేదని తక్షణమే మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు విక్రయించాలని వారు డిమాండ్ చేశారు. పొగాకు రైతులను కొన్ని కంపెనీలు నమ్మించి పంట వేయించారని పంట వచ్చాక కొనుగోలు చేయకుండా చేతులెత్తేశారని ప్రభుత్వం స్పందించక పోతే రైతులకు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందని, ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. పొగాకు రైతులను నందికొట్కూరు లో కంపెనీలు మోసం చేశాయని వారిని పిలిపించి వెంటనే పొగాకు కొనుగోలు చేసేలా చూడాలని లేదంటే పెద్దఎత్తున సీపీఐ, రైతు సంఘాలతో కలిసి ఆందోళన తప్పదని హెచ్చరించారు. అంతే కాకుండా యూరియా కొరత తీర్చాలని నందికొట్కూరు లో దానర్జనే ధ్యేయంగా నడుస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నందికొట్కూరు లో ఉన్న సీడ్స్, పెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్స్ షాపుల యజమానులు నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తున్నారని, అంతే కాకుండా ఫెర్టిలైజర్స్ ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తూ రైతులను ముంచుతున్నారని వెంటనే విజిలెన్స్ దాడులు నిర్వహించి రైతులకు అన్యాయం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంజీవులు, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

# సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా

# శ్రీ త్రిపురాంబ సమేత పాలకేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ఆనం ప్రత్యేక పూజలు

**దేవాలయం లో ఉన్న కోనేరు ను పరిశీలించిన మంత్రి ఆనం.**

**పాణ్యం జులై 22 (రిపబ్లిక్ న్యూస్):** సూపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే కార్యక్రమంలో భాగంగా, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి , నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలం గాడిగరేవుల గ్రామం లో వేంచేసిన శ్రీ త్రిపురాంబ సమేత పాలకేశ్వర స్వామి దేవస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని కోనేరును పరిశీలించి, తగిన మరమ్మతులు చేపట్టాలని



అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వేద మంత్రోచ్చారణల మధ్య పూజలు నిర్వహించగా, ఆలయ అర్చకులు, అధికారులు మంత్రికి సంపూర్ణ మర్యాదలతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో



మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తో పాటు పాణ్యం శాసన సభ్యురాలు గౌరు చరిత, దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- డా!! కె.వేణుగోపాల్, సీఈఓ సెట్కూరు**

**దేవరకొండ జులై 22 (రిపబ్లిక్ న్యూస్ ) :** జిల్లా యువజన సంక్షేమ శాఖ - సెట్కూరు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, దేవరకొండ లో మత్తు పదార్థాల వ్యసనం-పర్యవసానాలు అనే అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో సెట్కూరు సీఈఓ డా!! కె.వేణుగోపాల్ గారు మాట్లాడుతూ తోటి వారి ప్రోద్బలంతో కానీ, మానసిక ఒత్తిడుల ప్రభావం వల్ల కానీ యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని తెలిపారు. దుర్వ్యసనాల స్వార్థం తో చాటు మాటు దారులు దాటుకుని పాఠశాలలు, కళాశాలలకు మత్తుపదార్థాలు విస్తరిస్తున్నాయని, మత్తు పదార్థాలు మొదట్లో ఆనందం, సంతోషం వంటి భావనలు ప్రేరేపించి ఆనంద డోలికల్లో తేలేలా చేస్తాయని వీటి ప్రభావం తగ్గగానే మనసును తీవ్ర ఆందోళనలతో కుదుపేసి మరల తీసుకునేంత వరకు కుదురుగా నిలబడనీయవన్నారు.డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పలితాలను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ తో వివరించారు.డ్రగ్స్ నోటి ద్వారా తీసుకుంటే జీర్ణాశయం,



కాలేయం దెబ్బతింటాయి. పొగ ద్వారా తీసుకునే వాటితో ఊపిరితిత్తులు, గుండె దెబ్బతింటాయి. ఇంజక్షన్ల ద్వారా తీసుకుంటే హైపటైటిస్, హెచ్ ఐ వి వంటి రోగాలు వచ్చే అవకాశం ఉంది. కావున మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ గారు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు మనిషిని మానసికంగా, శారీరకంగా పూర్తిగా లోబర్చుకొని, మనిషి ప్రవర్తనను, నడవడికను మార్చి భవిష్యత్తును పూర్తిఅంధకారం చేస్తాయని వీటిని కొనటానికి నేరాలు చేయడం జరుగుతుందని తెలిపారు. మీ పరిసరాలలో మత్తు పదార్థాల అమ్మకం జరిగిన, తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం



ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటి నివారణకు ఈగల్ అనే ప్రత్యేక పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేసి మత్తుపదార్థాల నివారణకు కృషి చేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులకు దిశ ఆప్ గురించి తెలియ చేశారు ఆప్ ను డౌన్లోడ్ చేసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తదుపరి కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ శర్మ గారు మాట్లాడుతూ విద్యార్థులపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని, వారి ప్రవర్తనను గమనిస్తూ ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏదైనా సందేహం ఉంటే వెంటనే తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు పర్యవేక్షకులు శ్రీ శ్యాం బాబు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# మిట్టకందాల గ్రామంలో ఘనంగా సుపరిపాలనలో

# - తొలిఅడుగు ఇంటింటి అవగాహన కార్యక్రమం

**:-నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య**

**పాములపాడు జులై 22 రిపబ్లిక్ న్యూస్:-**రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న న ు వ రి పా ల న లో - తొ లి అ డ ు గ ు కార్యక్రమంలో భాగంగా ఈరోజు నందికొట్కూరు నియోజవర్గం, పాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామంలో టిడిపి మండల నాయకుడు %ు% మాజీ సర్పంచ్- జి.హరిప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్త.జయసూర్య పాల్గొని, ఉత్సాహంగా ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.
ఎమ్మెల్యే గిత్త.జయసూర్య కు మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ %ు% టిడిపి మండల నాయకుడు- జి. హరి ప్రసాద్ యాదవ్ శాలువాలు కప్పి, పూలమాల మెడలో వేసి ఆహ్వానం పలికారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, నాయకులు, అధికారులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన సంవత్సర కాలంలో ప్రజలకు ఏమేమి చేసిందో వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం,





అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలను వివరించారు. ప్రభుత్వ పథకాలు అందరికీ సవ్యంగా అందుతున్నాయా, లేదా? అనే విషయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే వాటిని తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. సంబంధిత అధికారులకు తక్షణమే ఫోన్ చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.
అనంతరం ఎమ్మెల్యే గిత్త.జయ సూర్య, నాయకులు అధికారులతో కలిసి గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ ని సందర్శించారు, బడిలో పిల్లలకు ఉడికి, ఉడకని గుడ్లు, అన్నం పిల్లలకు పెడుతున్నారని, దీనితో అనారోగ్యం పాలుతున్నారని ఎమ్మెల్యేకి తల్లిదండ్రులు తెలియజేశారు. ఈ వంట ఏజెన్సీపై త్రిసభ్య కమిటీతో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో, వసతి గృహాలలో ప్రభుత్వం పెట్టిన మెనూ ప్రకారమే, నాణ్యమైన భోజనము విద్యార్థులకు పెట్టాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ పఠాన్ బాబు, ఎస్సై- కే.సురేష్ బాబు, ఎంపీడీవో- ఎన్. చంద్రశేఖర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ డి.ఖాజాబి, పీహెచ్సీ వైద్యాధికారులు డాక్టర్ ఈ.వి. నాగలక్ష్మి దేవి, డాక్టర్ గులాబ్ షా, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ డి.సావిత్రి, వెలుగు ఏపీఎం ఏ.ఉమామహేశ్వరి, హెల్త్ ఎడ్యుకేటర్- మల్లికార్జున, వీఆర్వో- ముర్తుజా, మండల కన్వీనర్ జి. రవీంద్రారెడ్డి, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్- లింగాల.నాగరాజు, ఎర్రగూడూరు హరినాథ రెడ్డి, శివ శంకర్ స్వామి, వెంకట నాగేశ్వరరావు, రాము, లింగాల.శివ రాముడు,నాగరాజు, సేనా రెడ్డి, జూటూరు పూసల కృష్ణ,పాములపాడు గోవిందు, కోడుమూరు శీను, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పీఏ- మద్దిలేటి, ఎమ్మెల్యే గవర్నమెంట్ పిఏ-రవీంద్ర,మండల, గ్రామ నాయకులు , క్లస్టర్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### అగ్రిగోల్డ్ ఆస్తుల యొక్క భౌతిక ధృవీకరణ పూర్తి చేసి

# రికార్డులు సిద్ధంగా పెట్టుకోవాలి

### -డిఆర్ఓ ఏ.మాలోల





**అనంతపురం, కలెక్టరేట్, జులై 22 ( రిపబ్లిక్ న్యూస్ )** జిల్లాలో అగ్రిగోల్డ్ ఆస్తుల యొక్క భౌతిక ధృవీకరణ పూర్తి చేసి రికార్డులు సిద్ధంగా పెట్టుకోవాలని డిఆర్ఓ ఏ.మాలోల సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అగ్రిగోల్డ్ ఆస్తులపై సంబంధిత కమిటీ మెంబర్లతో డిఆర్ఓ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ ప్రయివేట్ లిమిటెడ్ డిపాజిట్స్ కు సంబంధించిన ఆస్తుల అటాచ్మెంట్ పై జిల్లాస్థాయిలో జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులకు సంబంధించి భౌతిక ధృవీకరణ పూర్తిచేసుకుని రికార్డులు సిద్ధంగా ఉంచుకోవాలని, సబ్ రిజిస్టర్ విలువ, మార్కెట్ విలువ గుర్తింపు చేయాలని, అగ్రిగోల్డ్ ఆస్తుల మ్యుటేషన్ సంబంధించిన అంశాలపై దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం అగ్రిగోల్డ్ భూముల పరిస్థితి ఏంటి, ఆక్రమణలు, కోర్టు కేసులు, తదితర అంశాలకు సంబంధించి పరిశీలన చేయాలన్నారు. సంబంధిత కమిటీ మెంబర్లతో వాట్సాప్ గ్రూప్ తయారు చేయాలన్నారు. ఈ అంశంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, సంబంధిత తహసీల్దార్ లు, సబ్ రిజిస్ట్రార్లు అన్ని వివరాలను సిద్ధంగా పెట్టుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, శ్రీనివాస్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, వసంతలత, రియాజుద్దీన్, కర్నూల్ సిఐడి ఇన్స్పెక్టర్ ప్రీతం రెడ్డి, సిఐడి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అశోక్, సిఐడి ఎస్ఐ శివకుమార్ నాయక్, జిల్లా రిజిస్టార్ శ్రీనివాసులు, డిఐపిఆర్ఓ బాలకొండయ్య, ఐటీ ఆఫీసర్ రవి, ఎన్ఐసి డిఐవో రవిశంకర్, తహసిల్దార్లు సోమశేఖర్, శేషారెడ్డి, సుమతి, శ్రీనివాసులు, అగ్రిగోల్డ్ ప్రతినిధి ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గత పాలకులు కాలనీల్లో సమస్యలు పట్టించుకోలేదు

### సీసీ రోడ్లు డ్రైనేజిలు నిర్మిస్తాం తాగునీరు అందిస్తాం ఎమ్మెల్యే అమిలినేని







**అనంతపురం, కళ్యాణదుర్గం, జులై 22 (రిపబ్లిక్ న్యూస్ )**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్కరు గ్రామాలు, వార్డుల్లో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ వారికి ఏ సమస్యలు ఉన్నాయి, వారి ఇంట్లో తల్లికి వందనం వచ్చిందా లేదా, పింఛన్ వస్తుంటే ఎంత వస్తోంది, ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాఅవి తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం చేపట్టామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. నేడు మున్సిపాలిటీలోని 15వ వార్డు, 16వ వార్డు వాల్మీకి సర్కిల్లో సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మున్సిపాలిటీ పార్టీ నాయకులు, వార్డు నాయకులు, కార్యకర్తలతో కలసి పాల్గొనగా గ్రామస్థులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా కాలనీల్లో ఎక్కడికక్కడ సమస్యలు వదిలేశారని, మున్సిపాలిటీలో నిధులు ఉన్నప్పటికీ వాటికి వాటిని అభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలంటే మున్సిపల్ కౌన్సిల్ తీర్మాణం తప్పనిసరిగా అవసరమని కానీ ఇక్కడ వైసీపీ మున్సిపల్ చైర్మన్ ఉండటం వలన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించకుండా అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. వైసీపీ ఇంచార్జ్ రంగయ్య ఒకప్పుడు అనంతపురం మున్సిపల్ కమీషనర్ గా పనిచేశారు. మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం లేకుండా నిదులు ఖర్చు చేయడానికి ఉండదని ఆయనకి తెలియదా అలాంటి వ్యక్తి వాళ్ల పార్టీ చైర్మన్ రాజ్ కుమార్ ను సమావేశం నిర్వహించకుండా అడ్డుకుంటున్నారన్నారు. నిన్న జరిగిన కౌన్సిల్ మీటింగ్ కు కూడా ఆయన రాకుండా ఫోన్లు స్విచ్చాఫ్ చేసుకుని ఉన్నాడని ఆయన మండిపడ్డారు. టీడీపీ కౌన్సిలర్లు అందరూ కలసి మున్సిపల్ చైర్మన్ కన్పించడం లేదని పట్టణ సీఐకి పిర్యాదు చేయడం జరిగిందన్నారు. అభివృద్ధికి అడ్డుపడుతున్న చైర్మన్ విషయాన్నీ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లామన్నారు. త్వరలోనే కాలనీల్లో నెలకొన్న సీసీ రోడ్లు, డ్రైనేజిలు, తాగునీటి సమస్య తీరుస్తామని హామీ ఇచ్చారు.. సుపరి పాలనలో తొలి అడుగులో భాగంగా సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి వెళుతుంటే ఎమ్మెల్యే, అధికారులతో కలసి తమ ఇంటి దగ్గరికే వచ్చి సమస్యలు తెలుసుకుంటుండడం చూసి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రతి వార్డులోనూ పర్యటిస్తామని ఎమ్మెల్యే తెలిపారు..

# భగవాన్ బాబా 100వ జయంతిని అంగరంగ వైభవంగా నిర్వహించండి

**అక్టోబర్ 15 నాటికి ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**దేశ విదేశాల నుంచి ప్రముఖులు వచ్చే అవకాశం**

**భద్రత, వసతులపై అధికారులు అప్రమత్తం**

**స్పెషల్ చీఫ్ సెక్రటరీ , టూరిజం, కల్చర్ అజయ్ జైన్**

**సత్యసాయి బాబా శతజయంతి వేడుకలకు జిల్లాలో ముమ్మర ఏర్పాట్లు**

**అధికారులందరూ సంయుక్తంగా పనిచేసి బాబా జయంతి వేడుకలను విజయవంతం చేయండి**

**జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్**




**శ్రీ సత్య సాయి, పుట్టపర్తి, జూన్ 22 ( రిపబ్లిక్ న్యూస్ )**
భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలి. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను అక్టోబర్ 15 నాటికి పూర్తి చేయాలని అధికారులను స్పెషల్ చీఫ్ సెక్రటరీ , టూరిజం, కల్చర్ అజయ్ జైన్ ఆదేశించారు మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం, పి జి ఆర్ ఎస్ హాలు నందు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకల నిర్వహణ సందర్భంగా ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ తో కలసి ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, టూరిజం, కల్చర్ అజయ్ జైన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న అజయ్ జైన్ మాట్లాడుతూ..ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిందన్నారు. రాష్ట్రం గర్వపడే విధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, రోజుకు కనీసం 10,000 మంది, ముఖ్యమైన రోజుల్లో గరిష్ఠంగా 60,000 నుండి 70,000 మందివరకు భక్తులు వచ్చే అవకాశం ఉంది. ఈ మేరకు ఒకేసారి గరిష్టాంగ ఎంత మంది భక్తులు రానున్నారో అంచనా వేసి అవసరమైన వసతులు కల్పించే దిశగా కార్యాచరణ రూపొందించాలి. భక్తులు స్థానికంగా, ఉమ్మడి జిల్లాలు, మన రాష్ట్రం నుండే కాకుండా బెంగళూరు, హైదరాబాద్ వంటి ఇతర నగరాల నుంచీ, దేశ, విదేశాల నుండి కూడా భక్తులు వచ్చే అవకాశాలు ఉన్నాయని, ఇందుకు తగ్గట్లు రవాణా ఏర్పాట్లు, వసతుల కల్పన ముమ్మరంగా చేయాలన్నారు. అన్ని అభివృద్ధి పనులు అక్టోబర్ 15 నాటికే పూర్తవ్వాలి. అన్ని శాఖలూ తగిన ముందుచూపుతో పథకాలు చేపట్టి, సెప్టెంబర్ 30 నాటికి కనీసం 90 శాతం పనులను పూర్తిచేయాలి. అనంతరం మిగిలిన పనులు చివరి వారంలోపు పూర్తిచేయాలన్నారు. భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాగునీరు, శానిటేషన్, మొబైల్ టాయిలెట్లు, వీధిదీపాలు వంటి ప్రాథమిక సదుపాయాలపై చర్యలు తీసుకోవాలన్నారు. పర్యావరణం పరిశుభ్రంగా ఉండేలా డస్ట్ బిన్లు, వ్యర్థాల నిర్వహణ, డ్రైనేజ్ వ్యవస్థలు కూడా సమర్ధవంతంగా ఏర్పాటు చేయాలన్నారు. వీటితో పాటు ఫుడ్ కౌంటర్లు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు, అదనపు సిబ్బంది నియామకం కూడా ముందుగానే పరిగణనలోకి తీసుకుని కేటాయించుకోవాలన్నారు. రవాణా దృష్ట్యా, బెంగళూరు నుంచి పుట్టపర్తికి వచ్చే రోడ్డు మార్గాలను గుంతలు లేకుండా అభివృద్ధి చేయాలి. ముఖ్యంగా పెనుకొండ %-% కొత్త చెరువు మార్గం, బ్రాహ్మణపల్లి %-% ఏనుముల పల్లి మార్గాలను యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి చేయాలన్నారు. . ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ ఉండేలా ఇంటర్నల్ రింగ్ రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి. ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ , పార్కింగ్ సౌకర్యాలు తగినంతగా ఏర్పాటు చేయాలన్నారు.

జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ..

శ్రీ సత్యసాయి బాబా జయంతి కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటికే సమీక్షలు జరిపి అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. తమరి ఆదేశాల మేరకు సెక్యూరిటీ ప్లాన్‌ను సమగ్రంగా సిద్ధం చేస్తామన్నారు. భక్తుల రాకపోకలు, ముఖ్య ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, పటిష్ఠమైన పహారా ఏర్పాట్లపై స్పష్టమైన కార్యాచరణ రూపొందిస్తామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో అన్ని చర్యలు తీసుకుని ఈ ఉత్సవాలు దిగ్విజయం చేస్తామన్నారు.

జిల్లా ఎస్పీ వి.రత్న మాట్లాడుతూ...

భద్రత పరంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, అత్యవసర వాహనంతో పాటు సిసిటివి కెమెరాలు, బాడీ ఓన్ కెమెరాలు, డాగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. కమ్యూనికేషన్ కోసం రిపీటర్ స్టేషన్, పార్కింగ్ ప్రాంతాల్లో కెమెరాలు, సైన్‌బోర్డులు అమార్చుతామని, సెంట్రల్ కమాండ్ కంట్రోల్ నుండి క్విక్ రియాక్షన్ టీమ్‌లు క్షణక్షణం పర్యవేక్షణలో ఉంటాయని తెలిపారు.

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ..

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం శ్రీ సత్యసాయిబాబా 100వ జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి పట్టణ సుందరీకరణతో పాటు ఇతర అభివృద్ధి పనుల కోసం రూ.105 కోట్లు అంచనా వ్యయంతో డీపీఆర్‌ను ప్రభుత్వంకు పంపించినట్టు తెలిపారు. జయంతి వేడుకల నేపథ్యంలో అవసరమైన కార్యక్రమాలన్నింటికీ విస్తృత ప్రణాళికతో ముందుకు సాగనున్నట్లు పేర్కొన్నారు. అంతకు ముందు శ్రీ సత్యసాయిబాబా 100వ జయంతి వేడుకల నిర్వహణకు జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలపై జేసి అభిషేక్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విజయసారధి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ట్రస్టు సభ్యులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కూటమి అరాచకపాలన గురించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి

### సమిష్టి కృషితో పార్టీ ను బలోపేతం చేయండి

### సత్యనారాయణ రెడ్డి కు వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత సూచన




**అనంతపురం, శింగనమల, జులై (రిపబ్లిక్ న్యూస్ )**
కూటమి ప్రభుత్వం అరాచకాలు రోజు రోజుకూ మితిమీరి పోతున్నాయని, వైయస్సార్ సీపీ కీలక నేతలను టార్గెట్ చేస్తూ అక్రమకేసులు, అక్రమ అరెస్ట్ లు చేస్తూ కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని వాటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తూ వైఎస్ఆర్‌సీపీ ను బలోపేతం చేయాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి నాయకులకు సూచించారు. వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన నార్పల సత్యనారాయణ రెడ్డి పెద్దఎత్తున పార్టీ శ్రేణులతో వచ్చి అనంతను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ఏడాది వ్యవధిలోనే ప్రభుత్వం తీవ్రమైన ప్రజావ్యతిరేకతను మూటగట్టుకుందని తెలిపారు. వైఎస్ జగన్ పాలనకు, చంద్రబాబు పాలనకు మధ్య తేడాను ప్రజలకు వివరించి చైతన్యవంతుల్ని చేయాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ముందుకెళ్లాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. పదవులు అందుకున్న వారంతా సమన్వయంగా పని చేయాలని, మరోసారి వైసీపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకెళ్లాలని సూచించారు.

## మహర్షి వాల్మీకి బోయ సంఘం అర్బన్ అధ్యక్షుడిగా శివ ఫణీంద్ర

### ఉత్తర్వులు జారి చేసిన రాష్ట్ర కమిటీ

### రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపిన ఫణీంద్ర



**అనంతపురం అర్బన్, జులై 22 (రిపబ్లిక్ న్యూస్ )**
మహర్షి వాల్మీకి సంఘం అనంతపురం నియోజకవర్గ అధ్యక్షుడిగా నగరానికి చెందిన కొట్టం శివ ఫణీంద్రను రాష్ట్ర నియమించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను నేడు రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల శ్రీనివాస రావు కమిటీ విడుదల చేసింది. ఫణీంద్ర గత కొన్నాళ్లుగా వాల్మీకి, బోయ సమస్యలపై మహర్షి వాల్మీకి బోయ సంఘం తరుపున చేసిన ఉద్యమాలలో చురుగ్గా పాల్గొంటూ వస్తున్నారు. నేడు రాష్ట్ర కమిటీ ఆయనను అర్బన్ నియోజకవర్గ మహర్షి వాల్మీకి బోయ సంఘం అధ్యక్షుడిగా నియమించింది. ఈ సందర్భంగా ఫణీంద్ర మాట్లాడుతూ మహర్షి వాల్మీకి బోయ సంఘంలో సామాన్య కార్యకర్త అయిన తనకు ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి జక్కుల శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేష్ కుమార్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో వాల్మీకి, బోయ ల హక్కులు, అభివృద్ధి సాధించడం కోసం తన వంతు కృషి చేస్తానని ఫణీంద్ర పేర్కొన్నారు.

# వి ఎస్ అచ్యుతానందన్ జీవితం ప్రజా పోరాట స్ఫూర్తి

### సిపిఎం జిల్లా కమిటీ ఘన నివాళి



**అనంతపురం, క్రైమ్, జులై 22 (రిపబ్లిక్ న్యూస్ )**
కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, కేరళ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ వి ఎస్ అచ్యుతానందన్ మృతికి సంతాపం గా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం టవర్ క్లాక్ దగ్గర అచ్యుతానందన్ చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వి.సావిత్రి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ

కేరళ రాజకీయ చరిత్రలో వి.ఎస్.అచ్యుతానందన్ కు ప్రత్యేక స్థానం ఉందని, ప్రజల పక్షాన నిలిచి, ప్రజల హృదయాల్లో ఉన్న నేతల్లో ఒకడిగా వి.ఎస్.తన జీవితాన్ని కొనసాగించారని వి.ఎస్. అనే రెండు అక్షరాల ద్వారా కేరళ ప్రజల మనస్సులలో ఎప్పటికీ నిలిచిన ప్రముఖ నేతని, వారి జ్ఞాపకాలను,చూపిన బాట నేటి తరానికి స్ఫూర్తి గా తీసుకోవాలని కోరారు. వి.ఎస్.అచ్యుతనందన్, 1923 అక్టోబర్ 20న జన్మించారు. విఎస్ బాల్యమంతా పేదరికంతో నిండిపోయిందన్నారు. చదువు మధ్యలో ఆపేసి తన సోదరుని టైలర్ షాపులో సహాయకుడిగా చేరారు. తర్వాత ఆయన అలప్పుజలోని ఆస్పిన్వాల్ కాయిర్ (కొబ్బరి పీచు) కంపెనీలో కార్మికుడిగా చేరారన్నారు. ఆ కంపెనీలో మూడేళ్ల పాటు పనిచేసిన ఆయన అక్కడ కార్మికులను దోచుకుంటున్న యాజమాన్యానికి వ్యతిరేకంగా కొబ్బరి పీచు కార్మికులను సంఘటితం చేశారన్నారు. 17 సంవత్సరాల వయసులో విఎస్ అచ్యుతానందన్ ఉమ్మడి కమ్యూనిస్ట్ పార్టీలో చేరారు. విఎస్‌లో నైపుణ్యాలను గుర్తించిన కేరళ కమ్యూనిస్టు ఉద్యమ వ్యవస్థాపకుడు పి. కృష్ణపిళ్లై ఆయన్ను ప్రోత్సహించారన్నారు. కుట్టనాడ్‌లో భూ స్వాముల చేతుల్లో భయంకర దోపిడికి గురవుతున్న వ్యవసాయ కార్మికులను సంఘటితం చేసి పార్టీని అభివృద్ధి చేసే బాధ్యతను అప్పగించారన్నారు. పున్నప్ర వాయలార్ పోరాటం, ఎమర్జెన్సీ సమయంలో ఆయన అరెస్టు చేయబడ్డారన్నారు.వి.ఎస్. ప్రజా పోరాటాలలో అవినీతి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా రాజీపడకుండా పోరాడారన్నారు. 1956లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, 1957లో అలప్పుజ జిల్లా కార్యదర్శిగా, 1958లో జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికయ్యారన్నారు. 1964లో ఉమ్మడి పార్టీ జాతీయ కౌన్సిల్ సమావేశాన్ని బాయ్ కాట్ చేసిన 32 మంది కౌన్సిల్ సభ్యులలో కేరళ నుండి వచ్చిన ఏడుగురిలో వి.ఎస్. ఒకరు. 1964లో కోల్‌కతాలో జరిగిన పార్టీ మహాసభలో వి.ఎస్. కేంద్ర కమిటీకి ఎన్నిక, 1985లో ఆయన పొలిట్‌బ్యూరో సభ్యుడయ్యారన్నారు. 2006 నుండి 2011 వరకు కేరళ ముఖ్యమంత్రిగా,2016లో అధికారంలోకి వచ్చిన ఎల్‌డిఎఫ్ ప్రభుత్వంలో వి.ఎస్. పరిపాలనా సంస్కరణల కమిషన్ ఛైర్మన్‌గా నియమితులయ్యారన్నారు.ప్రజా పోరాటాలలో ముందున్నడమే కాకుండా నిరాడంబరకు కమ్యూనిస్టు విలువలకు కట్టుబడి పనిచేయడం కార్యకర్తలకు అండగా ఉండడం, ఎన్ని ఆటంకాలు వచ్చినా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేయడం ఆయన ప్రత్యేకతన్నారు. అందుకే ఆయన చూపిన బాటను నేటి తరం పయనించడమే నిజమైన నివాళి. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వి.సావిత్రి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ నాగేంద్ర కుమార్, ఎం. కృష్ణ మూర్తి, బాల రంగయ్య, నగర కార్యదర్శి వి. రామిరెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు కేశవరెడ్డి, నగర సహాయ కార్యదర్శి రమణయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాగమణి, కె భాస్కర్,వై. వెంకటనారాయణ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రకాశ్ రెడ్డి, మసూద్ ,ఎన్టీఆర్ సీనా, లక్ష్మీనారాయణ ,వరలక్ష్మి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జల్ జీవన్ మిషన్ పనులను, జల్ జీవన్ వాటర్ ట్యాంక్ లను పరిశీలించిన నేషనల్ ఎక్స్పోర్ట్ సరోజిత్ సఖియా, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు.








**పాములపాడు జూలై 22 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని, పాములపాడు,ఎర్రగూడూరు, తదితర గ్రామాలలో జరిగిన జల్ జీవన్ మిషన్ ద్వారా జరిగిన పనులను నేషనల్ ఎక్స్పోర్ట్ సరోజిత్ సఖియా డివిజన్లోని ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో, గ్రామ సర్పంచ్ మేకల.భాగ్యమ్మ లతో కలిసి మంగళవారం పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో పాములపాడు గ్రామ సర్పంచ్ మేకల.భాగ్యమ్మ, ఎంపీడీవో ఎన్. చంద్రశేఖర్ ల అధ్యక్షతన జరిగిన సమావేశంలో జల్ జీవన్ మిషన్ ద్వారా వేసిన ఇంటింటికి కులాయి నీటి కనెక్షన్ గురించి మరియు ట్యాంకుల గురించి వివరించడం జరిగింది. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతిరోజు ఇంటింటికి శుద్ధమైన త్రాగునీరు సరఫరా అవుతుందా, లేదా అని గ్రామస్తులను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. అలాగే నీటి ట్యాంకు శుభ్రత గురించి ఆర్డబ్ల్యూఎస్ అధికారులు గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి నీ అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎం.భాగ్యమ్మ, నందికొట్కూరు ఆర్డబ్ల్యూఎస్ డీఈ- శ్రీనివాసరెడ్డి, ఆత్మకూరు ఆర్డబ్ల్యూఎస్ డీఈ- ఉమాకాంత్ రెడ్డి, ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్, పాములపాడు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ- ఎస్.సువత్సల, ఆత్మకూరు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ- ఎస్.పక్కీరయ్య, ల్యాబ్ కెమిస్ట్రీ కే.ప్రసాద్, పంచాయతి కార్యదర్శి లు, నాయకులు ఎం.రాజశేఖర్, ఎమ్మార్పీలు కే.చెంచయ్య బి. నాగన్న, ఈఏ-పద్మజ, మరియు అంగన్వాడి వర్కర్లు, ఆశా వర్కర్లు, విలేజ్ శానిటేషన్ కమిటీ మెంబర్లు, మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## పురపాలక సంఘం ఆధ్వర్యంలో డిసాస్టర్ రిస్క్ రిడక్షన్ ట్రైనింగ్






**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 22 (రిపబ్లిక్ న్యూస్)**
జిల్లా కలెక్టర్ %డ% ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఆదేశాల మేరకు డిసాస్టర్ రిస్క్ రిడక్షన్ ట్రైనింగ్ ప్రోగ్రాం (విపత్తు ప్రమాద తగ్గింపు శిక్షణ కార్యక్రమము) నందిగామ పురపాలక సంఘం ఆధ్వర్యంలో “బాబు జగ్జీవన్ రామ్ ఫంక్షన్ హాల్” నందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ రాను న్న 5 రోజులలో బంగాళాఖాతం లో అల్పపీడనం వల్ల జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం వున్నదని, నందిగామ పురపాల క సంఘం పరిధిలో లోతట్టు ప్రాంతాలలో నష్టములు సంబ వించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగినది అని తెలిపారు. అంతేకాకుండా శిధి లావస్థలో వున్నా ఇండ్లను గుర్తిం చి సురక్షిత ప్రాంతాలకు తరలిం చుటకు ఏర్పాట్లు చేయా లని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పురపా లక సంఘం పరిధిలో అత్యవస ర సేవల క్రింద ప్రత్యేక సెల్ ఏర్పా టు చేయడం జరిగినది. అంతేకా కుండా సచివాలయ సిబ్బందిని కార్యాలయము నందు ఏర్పాటు చేసిన ప్రత్యేక సెల్ నందు షిఫ్ట్ వారిగా విధులు నిర్వర్తించుటకు గాను నియమించడమైనది. ఈ కార్యక్రమములో మునిసిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. ఫణి శ్రీనివాసరావు మేజేజర్ దేవి, టౌన్ ప్లానింగ్ సూపర్ వైసర్ ప్రసాద్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పీ4 సమీక్ష కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 22 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణం ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య సూచనలతో 8 సచివాలయ పరిధిలో నిర్వ హించిన పీ4 సమీక్ష సమావేశ కార్యక్రమంలో కూటమి నేత లతో కలసి పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ అభివృద్ధి కేవలం ప్రభుత్వ పథకాలతో కాదు, ప్రతి కుటుంబం భాగస్వామ్యం తీసుకోవాలి. విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలు గ్రామ స్థాయిలో అందుబాటులోకి రావాలన్నదే పీ4 కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏచూరి రామ కృష్ణ, కాసర్ల లక్ష్మీనారాయణ, మనభోతుల శ్రీరామ్, కౌన్సిలర్ అచ్చి దివ్య, కామా బాబురావు, రోశమ్మ, సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ భూముల భౌతిక పరిశీలన

**- క్షేత్రస్థాయి పరిశీలనతో నివేదిక రూపకల్పన - విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య**





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 22 (రిపబ్లిక్ న్యూస్)** అగ్రిగోల్డ్‌కు సంబంధించి ప్రభుత్వం అటాచ్ చేసిన భూముల క్షేత్రస్థాయి పరిశీలన వివరాల నివేదికను రూపొందిం చడం జరిగిందని విజయవాడ ఆర్డివో కె.చైతన్య అన్నారు.రాష్ట్ర భూ పరిపాలన శాఖ, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా లో మంగళవారం అగ్రిగోల్డ్ భూముల ఫిజికల్ వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టారు. దీనిలో భాగంగా రెవెన్యూ, నగరపాలక సంస్థ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేష న్స్ తదితర విభాగాలకు చెందిన జిల్లాస్థాయి కమిటీ, సీఐడీ డీఎస్పీ పి.శ్రీనివాస్, విజయవాడ ఆర్డీవో కె.చ్కెతన్యలు గాంధీనగర్‌లోని జయరాం థియేటర్ సమీపంలోని అగ్రిగోల్డ్‌కు సంబం ధించిన ప్రభుత్వం అటాచ్ చేసిన భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత భూమిని రీ సర్వే, భౌతిక పరిశీలన నిర్వహించారు. అగ్రిగోల్డ్ కు సంబంధించిన భూమి విలువతో పాటు మార్కెట్ విలువను కూడా లెక్కించి జిల్లా రిజిస్ట్రార్ సహకారంతో వివరాలను నివేదికలో పొందుపరచడం జరుగుతుందన్నారు. ఆయా భూముల ప్రభుత్వ విలువ, సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుండి, మార్కెట్ విలువను అధికారిక ఏజెన్సీ నుండి పొంది మ్యూటేషన్ పనులు పూర్తిచేయడం జరుగు తుందని ఆర్డివో కె.చైతన్య అన్నారు.

## ఘనంగా మొండితోక జగన్మోహనరావు జన్మదిన వేడుకలు





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూలై 22 (రిపబ్లిక్ న్యూస్)**
నవ నందిగామ నిర్మాత అభివృద్ధి ప్రధాత. నిరాడాంబరుడు, సౌమ్యులు మొండితోక జగన్మోహనరావు జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. నందిగామ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షు లు మహమ్మద్ మస్తాన్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్య లో పాల్గొని మాజీ శాసన సభ్యులు మొండితోక జగన్మోహనరావు జన్మదిన కేక్ ను కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యాలయం లో పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొలహాలంగా ఆయన పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న పార్టీ నాయకులు జగన్మోహనరావు సేవలను కొనియాడారు. పార్టీ పెద్దలు నాయకులు, అందరూ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు.

## హనుమంతపాలెంలో 50 పడకల ఆయుష్ రీసెర్చ్ హాస్పిటల్ కు స్థలం కేటాయింపు.



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిది, జులై 22 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మండలం, హనుమంతుపాలెం గ్రామంలో టిట్కో ఇళ్ల సమీపంలో గతంలో ఐదు ఎకరాలు స్థలాన్ని కేంద్రీయ విద్యాలయం కు కేటాయించడం జరిగింది. ఆ స్థలం కేంద్రీయ విద్యాలయం కు అనువుగా లేనందున కేంద్రీయ విద్యా లయానికి వేరొక చోట భూమిని కేటాయించడం జరిగింది. ఆ ఐదు ఎకరాల స్థలాన్ని కేంద్ర ప్రభుత్వ ఆయుష్ శాఖ మంత్రి గత పార్లమెంట్ సమావేశాల్లో మంజూరు చేయబడిన 50 పడకల ఆయుష్ రీసెర్చ్ ఆసుపత్రికి ఆ స్థలాన్ని కేటా యించాలని ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కలెక్టర్ లక్ష్మీశా కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కలెక్టర్ లక్ష్మీ షా వెంటనే సానుకూలంగా స్పందించి ఆ ఐదు ఎకరాల స్థలాన్ని ఆయుష్ హాస్పటల్ కు తక్షణమే కేటాయించవలసింది గా ఆర్డీవో ని ఆదేశించడం జరిగింది. ఆ ఐదు ఎకరాల స్థలాన్ని ఆయుష్ రీసెర్చ్ హాస్పిటల్ కు కేటాయించి నందున కలెక్టర్ లక్ష్మీ షా కు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఎంపీ కేశినేని శివనాథ్ కు పూర్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ కాపా భాను ప్రసాద్, మాజీ సైనిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్ ధన్యవాదాలు తెలియజేశారు.

# రైతులకు అండగా పొలం పిలుస్తోంది

## వ్యవసాయ విస్తరణ కార్యక్రమంలో పాల్గొన్న సౌమ్య





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 22 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మండలం కేతవీరుని పాడు గ్రామంలో రైతుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన “పొలం పిలుస్తోంది” కార్యక్రమం విజయవంతంగా నిర్వహించ బడింది. ఈ వ్యవసాయ విస్తర ణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీసా, జిల్లా అధికార యం త్రాంగం, ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నాయకులు స్థానిక రైతులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే దిశగా ఒక ముందడుగు గా నిలిచింది. వ్యవసాయ రంగం లో ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించడం రైతులకు అవ సరమైన సమాచారం సామాగ్రి అందించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య రైతులకు ఉచితంగా విత్తనాలు ఎరువులను పంపిణీ చేశారు. ఈ సాయం రైతులకు ఆర్థిక భారాన్ని తగ్గించడమే కాకుండా ఉత్పాదకతను పెంచడానికి దోహదపడనున్నది. జిల్లా కలెక్టర్ లక్ష్మీసా మాట్లాడుతూ “రైతులు దేశ ఆర్థిక వ్యవస్థలో వెన్నెముక వంటివారు. వారికి సరైన మద్దతు, సాంకేతిక సలహా లు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడం ద్వారా వ్యవసాయాన్ని మరింత లాభ సాటిగా మార్చవచ్చు,” అని అన్నారు. ఆమె రైతులను ఆధు నిక వ్యవసాయ పద్ధతులను అవలంబించమని, పంటల ఉత్పాదకతను పెంచే దిశగా కృషి చేయాలని కోరారు. తంగిరాల సౌమ్య తన ప్రసంగం లో, “ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించ డమే కాకుండా, వారికి సాంకేతిక జ్ఞానం, మార్కెట్ సమాచారం అందించేందుకు కట్టుబడి ఉంది,” అని పేర్కొన్నారు. రైతులు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారులతో సంప్రదిం చి, పంటల సాగు, చీడపీడల నివారణ వంటి అంశాలపై సలహాలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు ఈ చొరవపట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఉచిత విత్తనాలు, ఎరువులు అందుకు న్న రైతు శ్రీనివాసరావు మాట్లా డుతూ, “ఇలాంటి కార్యక్రమాలు మాకు ఆర్థికంగా ఎంతగానో ఉపయోగపడతాయి. ప్రభుత్వం అందిస్తున్న మద్దతు మమ్మల్ని మరింత ఉత్సాహపరుస్తోంది,” అని అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక కూటమి నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ ప్రముఖులు పాల్గొని, రైతులతో వ్యవసాయ సమస్య లపై చర్చించారు. ఈ సందర్భం గా రైతులకు ఆధునిక వ్యవసా య యంత్రాలు, సేంద్రియ సాగు, డ్రోన్ వినియోగం వంటి అంశాల పై అవగాహన కల్పించారు. ఈ వ్యవసాయ విస్తరణ కార్యక్రమం కేతవీరునిపాడు గ్రామ రైతులకు కొత్త ఆశలను రేకెత్తించింది. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న ఈ చొరవలు రాష్ట్ర వ్యవసాయ రంగంలో సానుకూల మార్పులను తీసుకురానున్నాయి.

## తాగునీటి నాణ్యతపై నిరంతర అప్రమత్తత కీలకం

- **శుద్ధి, సరఫరా వ్యవస్థలో ఎక్కడా లోపాలు ఉండకూడదు**
- **కలుషితం కాకుండా పటిష్ట పర్యవేక్షణ ముఖ్యం**
- **జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 22 (రిపబ్లిక్ న్యూస్)**
వర్షాకాలం నేపథ్యంలో నగర ప్రజలకు సరఫరా చేసే తాగునీటి శుద్ధి, నాణ్యతా ప్రమాణాలు, సరఫరా వ్యవస్థలో ఎక్కడా లోపాలు ఉండకూడదని, ప్రతి విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.
మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ విజయవాడ నగరపాలక సంస్థ డా. కేఎల్ రావు హెడ్ వాటర్ వర్క్స్‌ను సందర్శించి నీటి శుద్ధి, పంపిణీ విధానాన్ని పరిశీలించా రు. సమర్థ నిర్వహణ వివరాల తో పాటు ఆధునిక మౌలిక వసతులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. 5 ఎంజీడీ ఇన్‌టేక్ వెల్, ఫిల్టరేషన్ ప్లాంట్, క్లారిఫ్లోక్యులేటర్, క్లోరినేషన్ ప్లాంట్, పంప్ హౌజ్ తదితరాల పనితీరును పరిశీలించారు. రెసిడ్యూల్ క్లోరిన్ పరీక్ష తీరు తెన్నులను పరిశీలించారు. నీటి శుద్ధికి కలుపుతున్న ఆలం పరి మాణం వంటి విషయాలను అధికారులు వివరించారు. రోజుకు 210 ఎంఎల్‌డీ తాగు నీటిని సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సురక్షిత తాగునీరు ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత కీలమని. తాగునీరు శుద్ధి, సరఫరా వ్యవస్థలో ఎక్కడా నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. పైపుల లీకేజీ వంటివాటివల్ల నీరు కలుషితమైతే డయేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదముంద ని. ప్రత్యేక బృందాలు నిరంతర తనిఖీలతో మొత్తం నీటి సరఫరా వ్యవస్థను పర్యవేక్షించా లని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.
పర్యటనలో కలెక్టర్ వెంట విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్ రెడ్డి, పర్యవేక్షణ ఇంజనీర్ పి.సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర రెడ్డి ఉన్నారు.

## పంట మార్పిడితో పదిలమైన ఆదాయం

- **ఉద్యాన పంటలు దిశగా రైతులు ముందడుగు వేయాలి**
- **పశు పోషణతోనూ మెరుగైన అదనపు ఆదాయాలు**
- **స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్‌లో అన్నదాతల భాగస్వామ్యం కీలకం**
- **పొలం పిలుస్తుంది కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 22 (రిపబ్లిక్ న్యూస్)**
వివిధ రకాల పంటలను ఒక క్రమపద్ధతిలో పండించడం ద్వారా నేల ఆరోగ్యం మెరుగు పడుతుందని. తెగుళ్ళు, కలుపు మొక్కలు వంటి సమస్యలతో పాటు ఎరువుల అవసరమూ తగ్గుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం నందిగామ మండలం, కేతవీరునిపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులతో మాట్లాడి ప్రస్తుతం ఏ పంటలు పండిస్తున్నారు. ఏవైనా సమస్యలు ఉన్నాయా. వంటి వివరాలను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ఉచితంగా పండ్ల, పూలమొక్కల సాగును చేపట్టవచ్చుని, ఉద్యాన పంటలతో రైతులకు అధిక, సుస్థిర ఆదాయాలు లభిస్తాయ న్నారు. పశుపోషణ ద్వారా కూడా అదనపు ఆదాయం పొందొచ్చని, ప్రస్తుతం ప్రభుత్వా లు అందుబాటులో ఉంచిన పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**అగ్రీటెక్‌పైనా అవగాహన:**
రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే లక్ష్యంతో ప్రతి మంగళ, బుధవారాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమా లను నిర్వహించడం జరుగు తోందని, ఇందులో వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖల అధికారులూ పాల్గొంటు న్నారన్నారు. సాగు పరంగా రైతుల సమస్యలను తెలుసు కొని వాటి పరిష్కారానికి శాస్త్రవేత్తలు, అధికారుల ద్వారా సూచనలు అందిస్తున్నట్లు తెలిపారు. వివిధ రకాల పథకాల ప్రయోజనాలను వివరిస్తూ వాటిని ఉపయోగించు కునేలా చేయిపట్టి నడిపిస్తున్న ట్లు వివరించారు. అగ్రీ టెక్‌పైనా అవగాహన కల్పిస్తున్నామని, సాగు ఖర్చులు తగ్గించి, దిగుబ డులు పెరిగేలా సలహాలు సూచనలు ఇస్తున్నట్లు వివరిం చారు. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి వ్యవసాయ, అనుబంధ రంగాల్లో వృద్ధితో పాటు రైతుల జీవన ప్రమాణా లు, ఆదాయాలు పెరగడం కూడా ముఖ్యమన్నారు. పశుపోషణలో మేలైన మార్గాల ను అవలంబించడం ద్వారా పాల ఉత్పత్తిని పెంచేందుకు తద్వారా పాడి రైతులకు అదన పు ఆదాయం వచ్చేందుకు వీలు గా పైలట్ ప్రాజెక్టుగా కేతవీరునిపాడులో యానిమల్ హాస్టల్ ప్రారంభించే యోచనలో ఉన్నామని, ఇందుకు రైతులు కూడా సుముఖంగా ఉన్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు.
నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రైతుల సంక్షేమం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియో గం చేసుకోవాలని సూచించారు. పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా రైతులకు తమ సాగు సమస్యలకు మంచి పరిష్కార మార్గాలు లభిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా రైతులకు కంది విత్తనాల కిట్లను, జీవన ఎరువుల బాటిళ్లను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, పశు సంవర్ధక అధికారి డా.ఎం.హనుమంతరావు, వ్యవసాయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్ర హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యం

### ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బాధితులు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 22 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా జయంతి గ్రామాని కి చెందిన ఒక యువతికి నిన్న పాము కాటు. చికిత్స నిమిత్తం విజయవాడ గొల్లపూడి లోని ఆంధ్ర హాస్పిటల్ కు తరలింపు
ఈరోజు ఉదయం యువతి మృతి చెందిందని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించిన ఆంధ్ర హాస్పటల్ వైద్యులు. ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేస్తున్న సమయంలో యువతి బ్రతికి ఉన్నట్లు సమాచారం.
ఆంధ్ర హాస్పిటల్ వైద్యుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన యువతి కుటుంబ సభ్యులు.




## యూబీఐ-హెచ్ఆర్ వీక్ వాకథాన్

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 22 (రిపబ్లిక్ న్యూస్):** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ) రీజనల్ ఆఫీస్, జోనల్ ఆఫీసు సంయు క్తంగా హెచ్ఆర్ వీక్ -2025 సందర్భంగా నగరంలోని బీఆర్‌టీఎస్ రోడ్డులోని శారద కాలేజీ నుండి మంగళవారం వాకథాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జిల్లాలో 73 బ్రాంచులు, 699 మంది సిబ్బందితో లీడ్ బ్యాంక్‌గా సమర్థవంతంగా బ్యాంకింగ్ సేవలందిస్తోంది. ఈ సందర్భంగా సేవలను ముందుకు తీసుకెళ్తు న్న సిబ్బంది అంతా కలిసి బ్యాంక్ యొక్క ప్రాముఖ్యత పథకాలపై ప్రాచుర్యం కల్పించే విధంగా ఈ వాకథాన్ నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమం లో యూనియన్ బ్యాంక్ జోనల్ హెడ్ సీవీఎన్ భాస్కరరావు, రీజినల్ హెడ్ ఎంవీ తిలక్, ఇతర ఉన్నతాధికారులు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జవాన్ కు అంతిమ వీడ్కోలు

**పెద్ద ఎత్తున తరలివచ్చిన యువత**

**కన్నీరు మున్నీరు అయిన గ్రామస్తులు**

**జవాన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఆడే గజేందర్**





**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలం వర్తమన్నూర్ గ్రామములో విశదా ఛాయలు అములుకున్నాయి జవాన్ కు అంతిమ వీడ్కోలు చేసి నివ్వాళ్ళు అర్పించిన ప్రజానీకం ఇచ్చోడా మండలం నుండి వర్తమాన్నూర్ గ్రామం వరకు పెద్ద ఎత్తున దాదాపు ఐదు వందల బైక్ లతో ర్యాలీ నిర్వహించారు జై జవాన్ అంటూ నినాదాలు చేస్తూ వారి అంతిమ యాత్రను స్వచ్ఛందంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు హాజరై జవాన్ పార్దివా దేహానికి పూల మాలలు చేసి నివాళ్లు అర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజక ఇంచార్జి ఆడే గజేందర్ మాట్లాడుతూ దేశానికి సేవ చేసే యువ జవాన్ కు ఇలా జరగటం బాధాకరం అని వారు దేశం లో సేవ వల్లే ప్రజలు సంతోషం గా వుంటున్నారని వారి సేవ వారి త్యాగం మరువలేనిది అని అన్నారు ప్రభుత్వం నుండి వారి కుటుంబ ని అన్ని రకాలుగా ఆదుకుంటామని అన్నారు వారి స్వంతంగా కుటుంబ సభ్యులకు 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి ఒక పెద్దకొడుకు ల ఉంటానని ఏదైనా సమస్య ఉంటే న దృష్టి కి తీసుకొని వస్తే వెంటనే పరిష్కారం చేస్తానాని హామీ ఇచ్చారు గ్రామానికి చెందిన నలువల



ఆకాష్ అనే యువకుడు గత ఆరు నెలల క్రితం అస్సాం రైఫిల్స్ లో జవాన్ గా ఉద్యోగనికి ఎంపికయ్యాడు. వారికీ శిక్షణ తీసుకుంటున్న క్రమంలో 20 కిలోమీటర్ల రన్నింగ్ చేస్తుండగా ఒక్కసారిగా అక్కడికక్కడే కుప్ప కూలిపోయాడు. అది గమనించిన సైనిక అధికారులు ఆ యువకుడిని హుటాహుటిగా వెంటనే హాస్పిటల్ కి తరలించారు. రన్నింగ్ చేస్తున్న క్రమంలోఆకాష్ డిహైడ్రేషన్,తో మృతి చెందినట్లు అధికారులుతెలిపినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఆ కుటుంబానికి తమ కుమారుడు అండగా నిలుచునే సమయంలోనే ఆ యువకుని మృతితో కుటుంబం మొత్తం శోక సముద్రం లో కి వెళ్ళింది ఈ అంతిమ యాత్రకు రాష్ట్ర అధ్యాపక కార్యదర్శి బలరాం జాదవ్, ఎం ఆర్ పిఎస్ జిల్లా అధ్యక్షులు అరెల్లి మల్లేష్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మండల కన్వీనర్ పాండురంగ్, బీజేపీ మండల కన్వీనర్ పో రెడ్డి శ్రీనివాస్,మండల నాయకులు రమణ,ఎస్. సి ఎస్టీ అట్రాసిటీ కమిటి మెంబెర్ జంగు బాబు, మాజీ సర్పంచ్లు అల్లం రాజు, భాస్కర్ రెడ్డి, కుర్మే నరమ్మా లక్ష్మణ్,సోము సురేష్, సుభాష్,శ్రీను, కె ప్రశాంత్, రాజేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.





# హరివిల్లు ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**దుద్యాల మండల ఎంఈఓ విజయ రామారావు**

**ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ**




**వికారాబాద్ జిల్లా జూలై 22 (రిపబ్లిక్ న్యూస్)**
హరివిల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చేయూత అందించడం అభినందనీయమని దుద్యాల మండల ఎంఈఓ విజయరామారావు అన్నారు. మంగళవారం దుద్యాల మండలం అల్లికానుపల్లి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు హరివిల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా మధ్యాహ్న భోజన ప్లేట్లను అందజేశారు. సుమారు 105 మంది విద్యార్థులకు ఫౌండేషన్ సభ్యులు మురారి, మరియు తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి కె రవీందర్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా హాజరైన ఎంఈఓ విజయరామారావు మాట్లాడుతూ విద్యార్థులకు ఫౌండేషన్ సహకారం అందించడం అభినందనీయమని అన్నారు. గత ఎనిమిది సంవత్సరాల నుంచి హరివిల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. ఇలా విద్యార్థులకు యువకులకు ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రామకృష్ణ గౌడ్, మరియు అస్మా టీచర్, మరియు గౌతమి టీచర్, విద్యార్థులు తదితరులు ఉన్నారుద

# కొత్తపేట ఇన్చార్జ్ అప్పు ఆధ్వర్యంలో కుప్పం మున్సిపాలిటీ 14, 15, వ వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు





**కుప్పం (రిపబ్లిక్ న్యూస్) జూలై 22** ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుప్పం అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారితోనే సాధ్యమన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ధి కలిగించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ కారపత్రాలు పంపిణీ పంపిణీ చేస్తుండగా.15వ వార్డులోని ఓ పేద వృద్ధురాలు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న తన మనవడిని అప్పు చేసి ఆస్పత్రిలో చికిత్స చేయించడం జరిగిందని ఆయన తన మనోడు బ్రతకలేదని తెలిపారు. ఆసుపత్రి చికిత్స కోసం చేసిన అప్పు కట్టలేక ఇబ్బందుల్లో పడుతున్న సమయంలో. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అండగా నిలిచి నాలుగు లక్షల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్ముగం, మహేంద్ర, హరినాథ్ గౌడ్, సత్తిరాజ్, సుకుమార్, అంజి, రియాజ్, ఇమ్రాన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు పై హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు



**యాలాల జూలై 22 (రిపబ్లిక్ న్యూస్)**
యాలాల మండలం హాజీపూర్ గ్రామంలో గత కొన్ని రోజుల నుంచి విద్యుత్ సమస్యలతో తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి దృష్టికి తీసుకువెళ్లి తమ సమస్యను పరిష్కరించాలని విన్నవించారు. ఈ మేరకు మంగళవారం యాలాల్ మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజీపూర్ గ్రామస్తులకు గ్రామంలో ఉన్నలకొన్న విద్యుత్ సమస్య తీర్చేందుకు హాజీపూర్ గ్రామానికి 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు అయినట్లుగా తెలియజేశారు దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నీ సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో.హాజీపూర్ మాజీ సర్పంచ్ వొంగోని బాయి శ్రీనివాస్, బిచప్ప, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు

**ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి -లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**





**యాలాల జూలై 22 (రిపబ్లిక్ న్యూస్)**
గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాతనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఇచ్చిన మాట ప్రకారం అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. మంగళవారం యాలాల మండల కేంద్రం లోని రైతు వేదిక నందు మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు తెల్లా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరై
877 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అలాగే షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మికి అర్హులైన 54 మందికి రూ 54,06,264 విలువ గల చెక్కుల ను అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ..
ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం నరకాలవ్యవధిలోనే అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అర్హులైన వారందరికీ కూడా కార్డులు అందుతాయని అన్నారు. గత పాలకులు 10 సంవత్సరాలు పరిపాలన చేసి ఏ ఒక్కరి కూడా రేషన్ కార్డులు కానీ ఇల్లు కానీ మంజూరు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంబడి ఇచ్చిన హామీల ప్రకారం దశలవారీగా హామీలను తీరుస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, తాండూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల పార్టీ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, జిల్లా మత్స్యకారానికి సంఘం అధ్యక్షుడు శ్రీధర్, పార్టీ బీ బీ. సీ. సెల్ అధ్యక్షులు అమృతయ్య, డైరెక్టర్ రాజు, జిల్లా కోఆప్షన్ మాజీ అధ్యక్షులు అక్బర్ బాబా, సీనియర్ నాయకులు హనుమంతు ముదిరాజ్, ఎమ్మార్వో వెంకటస్వామి, ఎంపీడీవో పుష్పలీల,ఆర్. ఐ. లు వేణు, శివ చరణ్, ఎంపీవో యాదయ్య, జూనియర్ అసిస్టెంట్ విజయ్, అధికారులు, లబ్ధిదారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్ టియు తోనే ఉపాధ్యాయ విద్యారంగం సమస్య పరిష్కారం.

**యాలాల మండల కేంద్రంలో జోరుగా పీఆర్ టియు సభ్యత్వ నమోదు**






**యాలాల జూలై 22 (రిపబ్లిక్ న్యూస్)**
పీ. ఆర్. టీ. యు. తెలంగాణ ఆధ్వర్యంలో యాలాల్ మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం ప్రారంభమయ్యింది. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీ.ఆర్.టి.యు. ముందుంటుందని సంఘ ఉపాధ్యాయులు అన్నారు. యాలాల్ మండల ఆధ్వర్యంలో 2025%-%26 సంవత్సరానికి గాను సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జంటుపల్లి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు శ్రీ క్రిష్ణా రెడ్డి ప్రధాన కార్యదర్శి శ్రీ రాములు నేతృత్వంలో నిర్వహించబడింది. మండల విద్యాధికారి రమేష్ మాట్లాడుతూఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘాలు పాటుపడాలి అదేవిదంగా విద్యాభివృద్ధికీ పాటుపడాలని అన్నారు. మండల అధ్యక్షులు క్రిష్ణా రెడ్డి మాట్లాడుతూపెండింగ్ బిల్లులు,సర్వీస్ బుక్ అప్డేట్ వంటి అంశాలపై చర్చించాం అని ఈ వివరాలను జిల్లా, రాష్ట్ర శాఖలకు తెలియజేస్తాం అన్నాడు. ప్రధాన కార్యదర్శి రాములు మాట్లాడుతూపీ. ఆర్. టీ. యు. అనేది ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం పని చేస్తున్న ఏకైక సంఘం అని ఎన్నో సమస్యలు పరిష్కరించడంలో ఈ సంఘం ముందుంటుందని అన్నాడు.
ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పీ. ఆర్. టీ. యు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పటేల్ మహేష్ కుమార్, యూ వెంకట్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి , లక్ష్మయ్య , శ్రీధర్ రెడ్డి జిల్లా సభ్యులు %-% ఆశనప్ప , ప్రభాకర్ చారీ, రవీంద్రనాథ్ , చంద్రశేఖర్, మండల సభ్యులు వెంకటయ్య , రవి జోషి, రవీందర్ , రమాకాంత్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణకు జిల్లాలో విస్తృతంగా విజిబుల్ పోలిసింగ్

**సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళలు, చిన్నపిల్లలపై జరిగే నేరాలపై అవగాహన**





**నంద్యాల క్రైం, జులై 22, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసు అధికారులకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశించారు. మంగళవారం ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్న పోలీసు అధికారులు వాహన తనిఖీలు, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు ,సమాజంలో ప్రస్తుతం జరిగే నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలపై జరిగే లైంగిక నేరాల నియంత్రణకు పోక్స్ యాక్ట్ గురించి ప్రజలకు అవగాహనా కల్పించారు. ఈ చట్టం ప్రకారం బాలబాలికలపై ఎలాంటి లైంగిక దాడి, వేధింపులు చేసిన శిక్షార్హులు అవుతారని తెలియచేశారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయి. ఫేక్ లింక్స్, ఓటిపి మోసాలు, సోషల్ మీడియా ద్వారా బ్లాక్‌మెయిల్, బ్యాంకింగ్ మోసాలు, సోషల్ మీడియా వేదికగా వచ్చే మోసపూరిత ఏపీకే ఫైల్ మొదలైన అంశాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు. మహిళల భద్రత, సురక్షిత జీవనం లక్ష్యంగా "శక్తి" మొబైల్ యాప్ పై అవగాహన కల్పించారు,ఈ యాప్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో మహిళలు ఒక్క క్లిక్‌తో పోలీసులకు సమాచారాన్ని అందించవచ్చు,ఇది 24/7 అందుబాటులో ఉంటుంది.అత్యవసర సమయంలో ఎస్ ఓ ఎస్ బటన్ నొక్కగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం వెళ్లి, ఆపదలో వున్నవారు రక్షించబడతారు. మహిళలు, యువతులు ఈ యాప్‌ను తమ మొబైల్ ఫోన్‌లలో తప్పనిసరిగా డౌన్లోడ్ మరియు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ప్రతి మహిళ స్వీయ రక్షణకు శక్తి యాప్‌ను వినియోగించాలి. జిల్లావ్యాప్తంగా పోలీసు అధికారులు వారి సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచిస్తున్నారు.కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్ చేయకుండా తల్లిదండ్రులు తమ పిల్లలపై శ్రద్ధ తీసుకోవాలి. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.





# తాండూరులో దంచి కొట్టిన వాన



**వరద నీటితో నిండుకున్న పలు కాలనీలు**

**చిలుక వాగు కబ్జాకు గురికావడంతో కాలనీలో వరద నీరు**

**పలు కాలనీ లో ప్రజలు బయటికి రాని పరిస్థితి**

**వికారాబాద్ జిల్లా జూలై 22 (రిపబ్లిక్ న్యూస్)**
వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం లో నిన్నటి సాయంత్రం నుండి నేటి ఉదయం వరకు కురిసిన భారీ వర్షానికి తాండూరు నియోజకవర్గం లోని పలు లోతట్టు ప్రాంతాలాన్ని జలమమాయ్యాయి. మరో వైపు తాండూరు పట్టణంలో పర్వహించే చిలుకవాగు కబ్జా లకు గురి కావడంతో ప్రతి సారి వర్షం కురిసిన వెంబడే వరద నీరు రోడ్ల పై ప్రవహించి పలు కాలనీ లలో నీరు చేరుకొని ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తుంది. ముఖ్యంగా చిలుక వాగు కబ్జా కు గురికావడం తో తాండూరు హైదరాబాద్ రోడ్డు మార్గం బూరుద నీటితో నిండుకుంది. హైదరాబాద్ వైపు వేళ్ళు వాహనాలు బూరుద నీటిలో కొట్టుకుపోయాయి. అలాగే మిత్ర నగర్, గ్రీన్ సిటీ, మార్కండేయ కాలనీ లు తదితర కాలనీలు లలో వరద నీరు చేరుకొని కాలనీ వాసులు బయటికి రాలేని పరిస్థితి ఏర్పడింది.దీనికి అంతటికి కారణం చిలుకవాగు కబ్జా కు గురికావడం ఒకవైపు అయితే పలు కాలనీ లలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం ఇందుకు కారణం. ప్రజలు దీని పై భారీగా విమర్శలు చేస్తున్నారు.

# చిలకావాగు ప్రక్షాళనతోనే వరద నీటి ముంపును అరికట్టవచ్చు

**ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**వాగు నాలా పనులను పరిశీలించిన ఎమ్మెల్యే**





**తాండూరు జూలై 22 ( రిపబ్లిక్ న్యూస్)**
గత కొన్ని సంవత్సరాల నుంచి అభివృద్ధికి నోచుకోని చిలుకా వాగు ను అభివృద్ధి పరిచి ప్రక్షాళన చేస్తే గాని తాండూరు పట్టణానికి వరద నీటి ముప్పు ఉండదని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మార్కండేయ కాలనీ, ఆదర్శనగర్ , మిత్ర నగర్ పలు కాలనీలో వరద నీరు నిండుకొని ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మంగళవారం వరద నీటి ప్రవాహం చిలుక వాగు నాలా పనులను ఇరిగేషన్ అధికారి బృందంతో కలిసి పనులపై ఆరా తీశారు.ఈ పనుల పరిశీలనలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, యువ నాయకులు బంటువేణు ఉన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూగత కొన్ని సంవత్సరాలుగా తాండూరు పట్టణంలో ప్రవహించే చిలుక వాగు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. చిలక వాగు ప్రక్షాళన కోసం ఈ ప్రభుత్వ హయాంలో పనులను ప్రారంభించినట్లుగా గుర్తు చేశారు. చిలక వాగు అభివృద్ధిపరిచి ప్రక్షాళన చేస్తే ముంపు ప్రాంతాలు బయటపడతాయని అన్నారు. వీటి కోసం ఇప్పటివరకు 50 కోట్ల రూపాయల వరకు ఖర్చవుతుందని అంచనా వేయడం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చేరిక వాగు ప్రక్షాళన తీయగా పనిచేస్తున్నట్లుగా పేర్కొన్నారు.

# పీఆర్‌టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం

**- సంఘ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి - పీఆర్‌టీయూతో సమస్యల పరిష్కారం సాధ్యం**

**- జిల్లా అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్**





**పెద్దేముల్ జూలై 22 (రిపబ్లిక్ న్యూస్)**
పీఆర్‌టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతాయని జిల్లా అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్, జనగాం, మారేపల్లి, పెద్దేముల్, కందనెల్లి, గాజీపూర్, ఇందూర్ తదితర పాఠశాలల్లో మండల అధ్యక్షుడు పోల నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి బి.వెంకట్‌రెడ్డిలతో కలిసి పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పీఆర్‌టీయూ సంఘం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. అంకితభావం గల ప్రాథమిక సభ్యులే సంఘాన్ని బలోపేతం చేసి ముందుకు నడిపిస్తారని చెప్పారు. పీఆర్‌టీయూ సంఘంలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. సంఘం బలంగా ఉన్నప్పుడే ఉపాధ్యాయులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. మండలంలోని ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ సంఘం తరపున అహర్నిశలు సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. రాష్ట్రంలో బలమైన సంఘం పీఆర్‌టీయూ మాత్రమేనని, ఉపాధ్యాయులు సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు ద్యావరి నరేందర్ రెడ్డి, హేరూర్ ఆనంద్ కుమార్, గోబ్ర్యా నాయక్, విజయలక్ష్మి, జిల్లా బాధ్యులు అశోక్ కుమార్, రమేష్, మండల బాధ్యులు, బంద్యప్ప, శివకుమార్, గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల వారి ఆధ్వర్యంలో గోరింటాకు సంబరాలు.





**మెట్టుపల్లి జూలై 22:-(రిపబ్లిక్ న్యూస్)** మెట్పల్లి జ్ఞానోదయ డిగ్రీ %d% పీజీ కళాశాల వారి ఆధ్వర్యంలో ఈ రోజు ఆషాడ మాస గోరింటాకు సంబరాలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్వో నీతా సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీ ప్రసన్న ఆషాడ మాస గోరింటాకు సంబరాల్లో విద్యార్థినిలతో పాల్గొన్నారు. కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యఅతిథిగా తాసిల్దార్ రావడం మా జ్ఞానోదయ విద్యార్థినులతో ఆషాడ మాస గోరింటాకు సంబరాలు చేసుకోవడం సంతోషకరమని అన్నారు ఎమ్మార్వో నీతా మాట్లాడుతూ ఈ జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల వారు విద్యార్థులతో గోరింటాకు సంబరాలు జరపడం చాలా సంతోషకరమని మహిళలకు విద్యార్థులకు గోరింటాకు విలువ దాని ప్రాధాన్యత తెలుస్తుందని ఇటువంటి కార్యక్రమం చేసిన కళాశాల అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మార్వో ని కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు ఘనంగా శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటకుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపక బృందం విద్యార్థిని ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ ని కలిసిన

## మెట్ పల్లి కాంగ్రెస్ నాయకులు సుజిత్ రావు, కూన గోవర్ధన్.



**మెట్ పల్లి :-జూలై 22,(రిపబ్లిక్ న్యూస్)**
హైదరాబాద్ సచివాలయం లో రాష్ట్ర %ఎస్సీ%,వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లురి లక్ష్మణ్ కుమార్ ని టీపీసీసీ డెలిగెట్ సుజిత్ రావు తో మర్యాద పూర్వకంగా కలిసిన మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మొగిలిపేట మాజీ వీడీసీ చైర్మన్ మహబూబ్ ఖాన్,మెత్పులపేట వీడీసీ చైర్మన్ దామ రాజేష్,వీడీసీ వైస్ చైర్మన్ మూసా చిన్న రాజాం,వంగ అశోక్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను సందర్శించిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 22)**
ప్లాంట్ ను నష్టాల నుండి లాభాల్లోకి తీసుకువచ్చేందుకు అధికారులతో రివ్యూ నిర్వహించిన మంత్రి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఆహార ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ ఈరోజు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ రైనల్ ను సందర్శించారు. ఆయన రైనల్ డైరెక్టర్లు మరియు సీనియర్ అధికారులతో వివరణాత్మక చర్చలు జరిపారు.ప్లాంట్ పరిణామం, ఇటీవలి మైలురాళ్ళు మరియు భవిష్యత్తు రోడ్ మ్యాప్ ను వివరిస్తూ అధికారులు.. మంత్రికి సమగ్రమైన ప్రజెంటేషన్ ఇచ్చారు. కార్మికులపాలను పునరుద్ధరించడంలో మరియు ప్లాంట్ ను పునరుద్ధరణ దిశగా నడిపించడంలో ఉద్యోగులు మరియు వాటాదారుల కృషిని మంత్రి టీజీ భరత్ ప్రశంసించారు.రైనల్ సెప్టెంబర్ 2024 నుండి ఉత్పత్తి గణనీయంగా పెంచిందని మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. జూలై 2025 నాటికి సింగిల్ నుండి మూడు బ్లాస్ట్ ఫర్నేసులు పనిచేస్తున్నాయి. బ్లాస్ట్ ఫర్నేస్-3 స్థిరీకరణతో, ప్లాంట్ 100% సామర్థ్య వినియోగాన్ని సాధించడానికి మరియు ఉక్కు రంగంలో తన నాయకత్వాన్ని తిరిగి పొందే మార్గంలో ఉందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ప్లాంట్ ను నష్టాలనుండి లాభాల్లోకి తీసుకొచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. క్యాప్టివ్ మైన్స్ విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచడానికి తేలియాడే సౌర విద్యుత్ సంస్థాపనలు మరియు సాంకేతిక అడ్డంకులను తొలగించడం వంటి ఖర్చు ఆదా వ్యూహాలను అవలంబించాలని ఆయన రైనల్ కు సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి పూర్తి మద్దతు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి మోడల్ రూమ్ మరియు కీలక ఉత్పత్తి యూనిట్లను సందర్శించారు. ఉత్పత్తికి సంబంధించి అధికారులు ఉద్యోగులతో మాట్లాడారు.

# తెలుగుదేశం పార్టీనీ వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన కుటుంబాలు

**వైఎస్ఆర్‌సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి సమక్షంలో టీడిపిని వీడి వైసీపీలో చేరిన తమ్మరాజు పల్లె 10 కుటుంబాలు**



**పాణ్యం ప్రతినిధి జూలై,22,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** నియోజకవర్గ పరిధిలోని పాణ్యం మండలం తమ్మరాజుపల్లె గ్రామం లోని దాదాపు 10 తెలుగుదేశం పార్టీ కుటుంబాలు తమ్మరాజుపల్లె గ్రామ వైయస్సార్ సీపీ నాయకులు కోడె శేషయ్య ఆధ్వర్యం లో వైఎస్ఆర్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు,పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో గోవర్ధన్ , ఎం మహేంద్ర, పి హరీష్, సి వేణు, ఎన్ శ్రీధర్, ఎన్ కేశవ, ఎం మద్దిలేటి, పి రాజేష్, ఎం మహేంద్ర మరియు పి శిక్ష హుస్సేన్ కుటుంబాలు ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు..వీరికి ఒక్కొక్కరికి కాటసాని రాంభూపాల్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

# రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మహిళా పియస్ డిఎస్పీ,



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 22)**
కర్నూలు నగరంలోని ప్రభుత్వ అతిథి గృహం కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డా. రాయపాటి శైలజ విచ్చేశారు. ఈ సందర్భంగా మంగళవారం కర్నూలు మహిళా పియస్ డిఎస్పీ కె. శ్రీనివాసాచారి , మహిళా పియస్ సిఐలు అబ్బల్ గౌస్, విజయలక్ష్మి, ఎస్సైలు, మహిళా కమిషన్ చైర్ పర్సన్ కు పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో మహిళల హక్కులను కాపాడాలని, మహిళల పై జరుగుతున్న నేరాలను అరికట్టే లక్ష్యంతో బాగా పని చేయాలని , బాధిత మహిళలకు అండగా నిలవాలని, త్వరితగతిన న్యాయం జరిగేలా కృషి చేయాలని మహిళా కమిషన్ చైర్ పర్సన్ పోలీసు అధికారులకు సూచించారు.

# మా పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు : మంత్రి టి.జి భరత్

**శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలంలోని కోస్ట గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం**

**ప్రజలను కలిసి ఏడాదిలో చేసిన మంచి పనులు వివరించిన మంత్రి టి.జి భరత్**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 22)**
తమ ప్రభుత్వ ఏడాది పాలనలో రాష్ట్రంలోని ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలంలోని కోస్ట గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వర్ రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. గ్రామంలోని ఇంటింటికీ తిరిగి ఏడాదిలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మహిళలతో మాట్లాడి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా తెలుసుకున్నారు. ఇదే సమయంలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని అడిగారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిపాలన సాగిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఈ కార్యక్రమం చేపట్టి.. ఏడాదిలో చేసిన మంచిని వివరిస్తున్నామన్నారు. కోస్ట గ్రామంలో ప్రజల వద్దకు వెళుతుంటే ఘనంగా స్వాగతం చెబుతున్నారన్నారు. ప్రజల స్పందన చూస్తుంటే తమ పాలనలో ఎంత హ్యాపీగా ఉన్నారో స్పష్టంగా తెలుస్తోందన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే అన్ని శాఖల్లో కలిపి రాష్ట్రానికి తొమ్మిదున్నర లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని మంత్రి తెలిపారు. ఐదేళ్లలో భారీగా పెట్టుబడులు వస్తాయన్నారు. తమ ప్రభుత్వం మరో రెండు దశాబ్దాల పాటు అధికారంలో ఉండాలన్నారు. అప్పుడే ఏపీ దేశంలోనే బెస్ట్ స్టేట్ అవుతుందన్నారు. ప్రజలు పాలనకి చేసిన మంచి చెప్పడమే కాకుండా తమను ఆశీర్వదించాలని కోరుతున్నట్లు ఆయన చెప్పారు. ఎమ్మెల్యే నడికుదిటి ఈశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో రాష్ట్రం అభివృద్ధి దిశలో ముందుకు వెళుతుందన్నారు. తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఏ ఇంటికి వెళ్లినా ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కలిశెట్టి సూర్యనారాయణ, లంక శ్యామలారావు, జగన్నాథం నాయుడు, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల మండలం కల్లూరు మోడల్ స్కూల్ ను పాఠశాలను

# సందర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్..





**కోరుట్ల:-జూలై 22, (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా కోరుట్లలోని మోడల్ స్కూల్ ను సందర్శించి వివిధ సమస్యలపై ఆరా తీశారు., సంబంధిత సమస్యలపై అధికారులతో మాట్లాడారు.స్కూల్ లో విద్యార్థిని విద్యార్థుల బాగోగులు వారిని అడిగి స్వయంగా తెలుసుకున్నారు... అనంతరం స్కూల్ లో డిజిటల్ పాఠ్యాంశాలు తీరును విద్యార్థులతో కలిసి పాఠాలను విన్నారు. పాఠశాలకు ఒక బస్ నడుస్తుందని విద్యార్థినులను వివరించిగా ఆర్టీసి డిపో మేనేజర్ తో పాఠశాల టైమింగ్స్ ని బట్టి ఇంకో బస్ నడపాలని తెలిపారు.స్కూల్ లో ఎలక్ట్రిసిటీ సమస్య ఉన్నందువల్ల ఎలక్ట్రిసిటీ ఏఈ తో మాట్లాడారు..స్కూల్ లో వాటర్ టాయిలెట్స్ సమస్య ఉన్నదని వివరించగా స్పెషల్ ఆఫీసర్ రతన్ తో మాట్లాడి ఇట్టి సమస్యను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు..

# మహిళా భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం

# కట్టుబడి ఉంది



- పోక్సో చట్టాలపై అవగాహన తప్పనిసరి
- వన్ స్టాప్ సెంటర్ల ద్వారా మహిళలపై జరిగే అక్రమాలు తగ్గుముఖం
- రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్ పర్సన్ శ్రీమతి డా.రాయపాటి శైలజ
- మహిళా శిశు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాం
- బాల్య వివాహాల నిర్మూలనకు కృషి ▶ జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల, జూలై, 22( రిపబ్లిక్ న్యూస్) :-**
మహిళా భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చట్టాలు రూపొందించడం జరిగిందని వాటి పట్ల మహిళలు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్ పర్సన్ డా.రాయపాటి శైలజ పేర్కొన్నారు.
లి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమం, వైద్యారోగ్యం, జివిస్డబ్ల్యూఎస్ అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది, కళాశాల అమ్మాయిలతో రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్ పర్సన్ డా.రాయపాటి శైలజ అధ్యక్షతన మహిళల సంక్షేమం, రక్షణ, భద్రత, హక్కులు, మహిళా సాధికారత అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా అంశాలలో రాష్ట్ర ప్రభుత్వం మరియు మహిళా కమిషన్ ప్రాధాన్యతలు, తీసుకుంటున్న చర్యలు తదితరాలపై అవగాహన కల్పించారు.లిఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ మాట్లాడుతూ....మహిళా కమీషన్ బాధ్యతలో భాగంగా మహిళా భద్రతా పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కేవలం ఏదైనా ఒక ఘటన జరిగినప్పుడే కాకుండా వాటిని పూర్తి స్థాయిలో నివారించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా అనేక కార్యక్రమాలు కూడా చేపట్టడం జరుగుతోందని, వాటితో పాటు రాష్ట్ర మహిళా కమీషన్ కూడా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా రాయలసీమ జిల్లాలో విద్యార్థినిలకు మహిళా భద్రతా, సాధికారత పై అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర మహిళా కమీషన్ కు కళాశాల యువతలు, మైనర్ బాలికలు బాధింపపడటం, మానసిక, శారీరక హింస, ఇతర ప్రలోభాలకు లోనవ్వడం పట్ల వస్తున్న ఫిర్యాదుల పట్ల క్షేత్ర స్థాయిలో పర్యటించి అవగాహన కలిగించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్ పర్సన్ గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి ఇతర జిల్లాలతో పోలిస్తే నంద్యాల జిల్లాకు సంబంధించి కేవలం రెండు దరఖాస్తులు మాత్రమే రావడం



జరిగిందన్నారు. అందులో వెలుగొండలో మైనర్ బాలికపై జరిగిన సంఘటన కమీషన్ సుమోటోగా తీసుకొని విచారించడం జరుగుతోందన్నారు. అదే విధంగా మైనర్ బాలికలపై ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు తలపెడితే అందుకు పోక్సో శిక్షలు త్వరితగతిన అమలు చేయడం ద్వారా ఇంకొకరు ఈ తరహా పనులు చేసే ఆస్కారం ఉండదన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఏదైనా సంఘటన జరిగితే దానికి ప్రభుత్వానికి అంటగట్టడం సరికాదని, దాని పట్ల జిల్లా కలెక్టర్ దగ్గర నుండి జిల్లా యంత్రాంగం మొత్తం సదరు అంశంపై స్పందించి నేరస్తులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అదే విధంగా పోలీసు శాఖ ఇచ్చిన గణాంకాల ప్రకారం గతేడాదితో పోలిస్తే పది శాతం క్రైమ్ రేట్ తగ్గడం జరిగిందన్నారు. ముఖ్యంగా క్రైమ్ రేట్ పెరగడానికి సోషల్ మీడియా, గంజాయి, దురలవాట్లు కారణం కాబట్టి వాటిని నియంత్రించేలా రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో మహిళల సంరక్షణ కోసం దాదాపు 156 శక్తి టీమ్స్ తో పని చేయడంతో పాటు వివిధ హాట్ స్పాట్స్ గుర్తించి అందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా కోసం వన్ స్టాప్ సెంటర్స్, శక్తి టీమ్స్ తో సంరక్షణ చేయడం జరుగుతోందన్నారు. విద్యార్థినిల సంరక్షణ కోసం సైబర్ నేరాల పై అవగాహన కల్పించడం వల్ల వాటిని సరైన రీతిలో ఎదుర్కునే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా కళాశాలలు, మహిళ పని ప్రదేశాల్లో వారిపై ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరిగిన వాటి నివారణ కోసం సుమారుగా 96 అంతర్గత కమిటీ ఏర్పడడం జరిగిందన్నారు. అదే విధంగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వన్ స్టాప్ సెంటర్ ద్వారా మహిళల జరిగే దురాగతాలు చాలా వరకు తగ్గు ముఖం పట్టడం జరిగిందన్నారు.సమావేశం ప్రారంభంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతలు ఏమిటి, మహిళల రక్షణ, భద్రత, సాధికారతలపై ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి మరియు మహిళలు, పిల్లల భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించడంలో భాగంగా కమిషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ జిల్లాలో పర్యటించడం ఎంతో సంతోషంగా ఉంది. జిల్లాలో మహిళలు, పిల్లల భద్రతకు రక్షణ కల్పించడం విషయంలో కూడా జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు, సదస్సులు నిర్వహిస్తోంది. అక్కడక్కడ కొంత గ్యాప్ ఉన్న వాటిని గుర్తించి సరి చేసుకుని ముందుకు వెళ్లడానికి అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకొని ముందుకు వెళు న్నాం. నంద్యాల కొత్త జిల్లాగా ఏర్పాటయ్యాక ఇక్కడ శిశు గృహ, డిసిపియు యూనిట్, ఒన్ స్టాప్ సెంటర్ లేవు. గత ఒక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అవన్నీ ఏర్పాటు చేసుకొని, మహిళా సంక్షేమ శాఖను బలోపేతం చేసుకుని ముందుకు వెళ్తున్నాం. ఇంకా స్వరాగ్ భవన్, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ రెండు ఇన్స్టిట్యూషన్స్ ఏర్పాటు చేసుకోవాల్సింది. వీటికి ప్రతిపాదించడం కూడా జరిగింది. జిల్లాలో ఆరు ఐసిడిఎస్ ప్రాజెక్టులలో 1663 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. వాటన్నిటిని ప్రతిరోజు పర్యవేక్షణ చేస్తున్నాం. ముఖ్యంగా మొదట్లో జిల్లాలో కుంగిపోయి, ఎదుగుదల లేని పిల్లలు 30శాతం ఎక్కువగా ఉంది. మహిళా శిశు సంక్షేమం, వైద్యారోగ్య శాఖ ద్వారా క్షేత్రస్థాయిలో ప్రతి పిల్లవాడిని గుర్తించి వారిపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్ల గత ఒక సంవత్సర కాలంలో వీరు 16 శాతానికి రావడం జరిగింది. రాబోయే కాలంలో దీనిని పూర్తిగా నివారించడానికి కృషి చేస్తున్నాం. అలాగే జిల్లాలో బాల్యవివాహాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. తద్వారా చిన్న వయసులో ప్రెగ్నెన్సీ వస్తోంది. వీటిని కూడా పూర్తిస్థాయిలో అరికట్టడానికి రెవిన్యూ పోలీస్ ఐసిడిఎస్ మెడికల్ ఎడ్యుకేషన్ శాఖల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేస్తున్నాం. అంతేకాక ఎవరైనా బాల్యవివాహాలు చేస్తే తల్లిదండ్రులు, అత్తమామలపై కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి పోలీస్ శాఖ ద్వారా చర్యలు తీసుకుంటున్నాం. బాలికలు 10 తర్వాత ఇంటర్, ఆ తర్వాత డిగ్రీ జాయిన్ అయ్యారా లేదా అని పర్యవేక్షణ చేస్తున్నాం. ప్రసిద్ధి శిశు మరణాలను ప్రతి త్రైమాసికంలో సమీక్షించి జీరో శాతం తేవడానికి కూడా కృషి చేస్తున్నాం. జిల్లాలో 48 హాబిటేషన్స్లో చెంచు జాతికి చెందిన 2500 కుటుంబాలు, 8వేల జనాభాలో పిల్లలు ఎక్కువమంది ఉన్నారు. అక్కడి మహిళల, పిల్లల పరిస్థితి చూస్తే పరిశుభ్రత చాలా తక్కువగా ఉంటుంది. అక్కడ ప్రభుత్వ శాఖల సేవలపై కూడా ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నాం. జిల్లాలో కుటుంబ కలహాల కారణంగా కూడా మహిళలపై గృహహింస, ఇతరత్రా సమస్యలు ఏర్పడుతుంటాయి. సామాజికంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. మహిళలపై లైంగిక వేధింపులు లేకుండా ప్రతి కార్యాలయంలో స్టికర్ల ఏర్పాటు చేయడం జరిగింది. కొత్త జిల్లా అయినందున ఇంకా చాలా చోట్ల కార్యాలయాలలో బాత్రూములు, మరుగుదొడ్ల సమస్య ఉంది. దీనిని అధిగమించడానికి కూడా కృషి చేస్తున్నాం. మహిళలు, పిల్లల విషయంలో సంరక్షణ సంక్షేమం అంశాలపై రాష్ట్రస్థాయిలో ఒక అవగాహన సదస్సు నిర్వహించాలని ఛైర్ పర్సన్ ను కలెక్టర్ కోరారు.సమావేశంలో అడిషనల్ ఎస్పీ జావలి మాట్లాడుతూ... మహిళల భద్రతకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోంది. మహిళలు, కాలేజీల్లో చదువుతున్న అమ్మాయిలు శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి. వన్ స్టాప్ సెంటర్, సఖి ద్వారా మహిళల సంరక్షణకు పాటుపడుతున్నాం. ముఖ్యంగా కాలేజీలో చదువుతున్న అమ్మాయిలు సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలి. అపరిచిత నెంబర్ల నుంచి వచ్చే కాల్స్, లింకులకు స్పందించరాదు. ప్రతి పోలీస్ స్టేషన్లో మహిళా హెల్ప్ డెస్క్ లైన్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలకు ఏదైనా సమస్యలు వస్తే ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయవచ్చునని పేర్కొన్నారు.అంతకుముందుగా ఐసిడిఎస్ శాఖ జిల్లాలో చేపడుతున్న చర్లపై ఏర్పాటు చేసిన చాయి చిత్ర ప్రదర్శనను కలెక్టర్ తో కలిసి మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ తిలకించారు.ఈ సమావేశంలో కమిషన్ సభ్యురాలు బేగం, ఐసిడిఎస్ పిడి లీలావతి, సిడిపివోలు, అనుబంధ శాఖల అధికారులు, కళాశాల యువతులు తదితరులు పాల్గొన్నారు.

## కెఎన్ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తాం

### తెలుగు తల్లి ఉద్యానవనం పరిశుభ్రంగా ఉంచండి-జిల్లా కలెక్టర్

**నంద్యాల, జూలై, 22( రిపబ్లిక్ న్యూస్) :-**
నగరంలోని కెఎన్ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలకు మెరుగైన సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు.మంగళవారం స్థానిక కాదర్బాద్ నరశింగరావ్ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాల, తెలుగు తల్లి ఉద్యానవనాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... పాఠశాల అభివృద్ధిలో భాగంగా అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా పాఠశాలకు డ్రైనేజ్ వసతి కల్పించడం, ప్రహరీ గోడను ఎత్తు పెంచాలని, పురుషులకు, మహిళలకు వ్యక్తిగత టాయిలెట్స్, ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా పాఠశాల ఆవరణంలో పేరుకుపోయిన మట్టి దిబ్బలను నెల రోజులలోపు తొలగించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు, మున్సిపల్ కమీషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశుభ్రతకు పెద్ద పీట వేస్తూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర




కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, సదరు కార్యక్రమాన్ని వచ్చే నెల ఈ పాఠశాలలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం తెలుగు తల్లి ఉద్యానవనం వాకింగ్ ట్రాక్ లో కలెక్టర్ కలియ తిరిగి పారిశుద్ధ్యం అంశాలను పరిశీలించారు. ఉద్యానవనం లోపల పరిశు భ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా చిన్నారులకు సంబంధించిన ఆట పరికరాలు, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడంతో పాటు ఉద్యానవనంలో నీటి నిల్వలు ఉండకుండా



ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యానవనానికి వచ్చే సందర్శకులకు సరిపడా బెంచ్ లు, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనర్ బండి శేషన్న ను కలెక్టర్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమీషనర్ శేషన్న, డిఈఓ జనార్ధన్ రెడ్డి, కెఎన్ఎం ప్రధాన ఉపాధ్యాయుడు అసదుల్లా హుస్సేన్, కార్యదర్శి దస్తగిరి, పద్మజ, సర్తాజ్, షరీఫ్, గురురాజ, ముజాహిద్, రఫీ, ప్రభాకర్ రెడ్డి, పాఠశాల సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో నందీశ్వరస్వామికి విశేష పూజలు

**శ్రీశైలం::- ప్రతినిధి జులై 22:(రిపబ్లిక్ న్యూస్)**



శ్రీశైలం దేవస్థానంలో ఈ రోజు మంగళవారం మరియు త్రయోదశి సందర్భంగా నందీశ్వరస్వామికి (శనగల బసవన్న స్వామి) విశేషపూజలు నిర్వహించనున్నట్టు దేవస్థానం అధికారులు తెలిపారు. ప్రతి మంగళవారం, త్రయోదశి రోజుల్లో ఆలయంలో ఈ సేవా కార్యక్రమం దేవస్థానసేవగా కొనసాగుతోంది.ప్రదోషకాలంలో జరిగే ఈ పూజలో ముందుగా వేదపండితులు, అర్చకులు దేశ శాంతి, వర్షాభివృద్ధి, ప్రజల ఆరోగ్యకోసం సంకల్పం చేస్తారు. అనంతరం మహాగణపతిపూజ నిర్వహించి, పంచామృతాలతో పాటు ఫలోదకాలు, వివిధ పవిత్రజలాలతో నందీశ్వరునికి అభిషేకం చేస్తారు.ఆపై అన్నాభిషేకం, వృషభసూక్త పారాయణం, నూతన వస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలు జరుగుతాయి. నానబెట్టిన శనగలను స్వామికి సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. చివరగా నివేదనతో కార్యక్రమం ముగుస్తుంది.ఈ విశేషపూజలు లోకక్షేమం, ప్రకృతి సమతుల్యం కోసం ప్రతిసారీ నిర్వహిస్తున్న పవిత్ర సేవగా ఆలయ అధికారులు వెల్లడించారు.

### కొత్తూరు సుబ్బరాయునిలో మంగళవారం

## ప్రత్యేకంగా రాహు,కేతు పూజలు.

### ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.

**పాణ్యం ప్రతినిధి,జులై 22. (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**




మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల వీరయ్య శర్మ, నారాయణ శర్మ, కంపమల్ల సురేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రాతఃకాల పూజలు, గందం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం మధ్యాహ్నకాల మహా నివేదన సమయంలో స్వామివారికి సర్ప సూక్తంతో సుగంధ ద్రవ్యాలతో, పంచామృత అభిషేకం, మహా రుద్రాభిషేకం, మహా నైవేద్యం, మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సుబ్బ క్రిష్ణయ్య శర్మ, నాగ శేషఫణి శర్మ, ఆలయ సిబ్బంది నాగేశ్వరరావు, కావీటి లక్ష్మీ రమణ తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఇక్కడ ప్రతి మంగళవారం ప్రత్యేకంగా రాహు కేతు పూజలు, సంతానం లేని వారు, కళ్యాణం కాని వారు, ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఉన్నవారు 108 ప్రదక్షిణాలు చేసి స్వామివారిని దర్శించుకుంటే వారి కోరికలు కచ్చితంగా నెరవేరుతాయని భక్తుల నమ్మకం. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తాదులందరికి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తుంటారు.

## స్థానిక ప్రాంత అభివృద్ధి, పారిశ్రామిక వృద్ధి మరియు ఉద్యోగావకాశాల పెంపుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్

**ప్యాపిలి, జూలై 22 (రిపబ్లిక్ న్యూస్):**
స్థానిక ప్రాంత అభివృద్ధి, పారిశ్రామిక వృద్ధి మరియు ఉద్యోగావకాశాల పెంపుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారి స్తోందని... ఆ మేరకు జిల్లాలో చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం ప్యాపిలి మండలం మాధవరం గ్రామంలో క్రషింగ్ మరియు పల్వరైజింగ్ యూనిట్ స్థాపన నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీఐఐసీ) కు భూముల కేటాయింపునకు సంబంధించి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో జేసి స్థల



పరిశీలన చేశారు.ఈ నేపథ్యంలో డోన్ ఆర్డీవో తో కలిసి జేసి ప్రత్యక్షంగా మాధవరం గ్రామాన్ని సందర్శించి, భూవివరాలు, స్థల స్థితి మరియు పరిశ్రమ స్థాపనకు అనుకూలత అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు అంశాలలో అధికారులతో చర్చించి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు జారీ చేశారు.అలాగే సదరు గ్రామంలో భూసంవర్గీకరణ మార్పులో భాగంగా మదింపు చేయని వ్యర్థాల భూముల నుంచి అంచనా వేయబడిన భూములుగా మార్చే ప్రతిపాదనలు సిద్ధం చేసి ఏపీఐఐసీకి కేటాయించడానికి సంబంధిత శాఖలకు నివేదికలు పంపడం జరిగిందన్నారు.ఈ చర్యల ద్వారా స్థానిక ప్రాంత అభివృద్ధి, పారిశ్రామిక వృద్ధి మరియు ఉద్యోగావకాశాల పెంపుకు దోహదం కలుగనుందని... వేగవంతంగా చర్యలు పూర్తి చేయాలని జేసి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డోన్ ఆర్డీవో, స్థానిక తహసిల్దార్, రెవిన్యూ, ఏపీఐఐసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# 5 రూపాయల 50 పైసలకు ఇటుక సరఫరా.....

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇటుక సరఫరా ధర నిర్ణయం పై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 22 (రిపబ్లిక్ న్యూస్)**
పెద్దపల్లి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇటుకలను ఒక్కో ఇటుక 5 రూపాయల 50 పైసలకు సరఫరా చేసేందుకు ఇటుక బట్టీల యాజమానులు నిర్ణయించారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటుక బట్టీల యాజమాను లతో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి పెద్దపల్లి జిల్లాలో ఉన్న 102 ఇటుక బట్టీల నుంచి తక్కువ ధరకు ఇటుక సరఫరా చేయాలని వారిని ఒప్పించడం జరిగింది.
మొదటి విడత కింద పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం 9 వేల 421 ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపు చేయగా ఇప్పటివరకు 6 వేల 18 ఇండ్లను లబ్ధిదారులకు మంజూరు చేసామని, 3 వేల 847 గృహాలకు మార్కింగ్ చేసి బేస్మెంట్ పనులు జరుగుతున్నాయని



అయన అన్నారు ప్రతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 12,000 ఇటుకల అవసరం అవుతాయని, ఒక్కో ఇటుక 5 రూపాయల 50 పైసలకు సరఫరా చేసేందుకు జిల్లాలో ఉన్న 102 ఇటుక బట్టీల యాజమాన్యుల సమావేశంలో నిర్ణయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.
పెద్దపల్లి, శ్రీరాంపూర్, పాలకుర్తి, కమాన్ పూర్ మండలాల్లోని లబ్ధిదారులకు పెద్దపల్లి మండలంలో తయారుచేసిన ఇటుక బట్టీల నుంచి, సుల్తానాబాద్ ఓదెల, ఎలిగేడు, జూలపల్లి మండలాల్లోని లబ్ధిదారులకు సుల్తానాబాద్ మండలంలో తయారుచేసిన ఇటుక బట్టీల నుంచి సరఫరా అవుతుందని అన్నారు ధర్మారం మండలంలోని ఇటుక బట్టీలు ధర్మారం మండలానికి, రామగిరి , రామగుండం మండలాల్లో తయారు అయ్యే ఇటుక బట్టీల నుంచి రామగిరి మంథని ముత్తారం మంథని మండలాలకు ఇటుకల సరఫరా అవుతాయని కలెక్టర్ తెలిపారు ఇందిరమ్మ ఇండ్ల కోసం అవసరమైన ఇటుకలను ప్రతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుడు ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి ద్వారా ఒకేసారి లిఫ్ట్ చేయుటకు వాహన సంఖ్య తో పర్మిట్ లెటర్ ఎంపీడీవో ద్వారా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను పూర్తి స్థాయిలో త్వరగా నిర్మించుకోవాలని, ఈ ప్రక్రియను పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి, పిడి హౌసింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నూతన వస్త్రధారణ ఆహ్వాన మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై23రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంమానుర్ మండల కేంద్రం ఆప్తులు మాజీ ఎంపీటీసీ రవీందర్ గారి కుమారుడు మరియు కుమార్తె యొక్క నూతన వస్త్రధారణ ఆహ్వాన మహోత్సవ వేడుకల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వారితో పాటు సిద్ధ రెడ్డి ఖేడ్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,రహీమ్, పండరి,జీవన్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి ని కలిసిన బి ఆర్ యస్ పార్టీ నాయకులు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 22 (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పార్టీకి అనుబంధంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కోసం పార్టీ తరఫున ఇన్‌ఛార్జీగా నియమితులైన సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపిన నంది మేడారం పిఎసిఎస్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి , పూస్కురి రామారావు మాజీ ఉప సర్పంచ్ ఆవుల లత ఆవుల శ్రీనివాస్ కాంపెల్లి చంద్రశేఖర్ గాజుల రాజు కాంపెల్లి అపర్ణ మర్క సంధ్య అవుల వేణు మరియు ధర్మారం మండల నాయకులు

## అత్యంత భారీ వర్షాలు..



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 22 (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణలోని పలు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి జిల్లాల్లో అతి భారీ వర్షాలు పడతాయని ఆరెంజ్ అలర్ట్, మిగతా జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# కరెంటు కష్టాలు తీర్చండి

## ధర్నా నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై23రిపబ్లిక్ న్యూస్**
లిశంకరంపేట్ (అ) మండల కేంద్రంలో కరెంటు కష్టాలు తీర్చాలని ధర్నా నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కరెంటు కష్టాలు తీర్చండి మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి వ్యవసాయానికి గాని గృహాలకు గాని సరైన నాణ్యమైన కరెంటు ఇవ్వడం లేదని సకాలంలో వర్షాలు కురవకపోగా ఈ ప్రభుత్వం కరెంటు సరిగా ఇవ్వకపోవడం వలన రైతుల మోటర్లు కాలిపోయి వరి మరియు ఇతర పంటలు వేసిన రైతుల పంటలు ఎండిపోతున్నాయని వారు వాటి రిపేరింగ్ కి సమయానికి కేటాయించాల్సి వస్తుంది అని తెలిపారు. గత మా బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఉన్నప్పుడు తెలంగాణలో రెప్పపాటు కూడా కరెంటు పోకుండా వ్యవసాయానికి మరియు వినియోగానికి 24 గంటల నాణ్యమైన కరెంటును అందించామని తెలిపారు. ఈ చేతకానికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి ప్రజల మరియు రైతులకు గుసపెడుతూ వారి ఉసురు పోసుకుంటుందని ధ్వజమెత్తారు. వెంటనే ఈ ప్రభుత్వం స్థానిక ఎంపీ మరియు ఎమ్మెల్యే గారు రైతుల కరెంటు కష్టాలు తీర్చి వారికి నాణ్యమైన విద్యుత్ను అందించి మీకు ప్రజలు గెలిపించినందుకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో భారీగా నిరసనలు తెలిపి వారికి మద్దతుగా నిలుస్తాము. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సన్నబడ్లకు బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేసింది అని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువకులు,కార్యకర్తలు, రైతులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన IG తాఫ్సిర్ ఇక్బాల్ ని మర్యాదపూర్వాంగా కలిసిన నారాయణాఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై23రిపబ్లిక్ న్యూస్**
తెలంగాణ రాష్ట్ర నూతన IG గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఈరోజు హైదరాబాద్ లోని వారి నివాసం లో తాఫ్సిర్ ఇక్బాల్ మర్యాదపూర్వంగా కలిసి వారికీ శుభాకాంక్షలు తెలిపిన నారాయణాఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



## రాళ్లబుదుగురు ప్రాంతీయ వైద్య కేంద్రాన్ని అకాస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్





**కుప్పం జూలై 22 రిపబ్లిక్ న్యూస్.** స్థానిక రాళ్ళబుదుగురు ప్రాంతీయ వైద్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి హాస్పిటల్ టాప్ తక్కువ ఉన్నందువలన ఇంకొక స్టాఫ్ నర్స్ ను నియమించుకోవాలని కలెక్టర్ సుమిత్ కుమార్,గారు ఆదేశాలు జారీ చేయడం జరిగినది మరియు హాస్పిటల్ ఆవరణంలో మురుగునీటి కాలువలు శుభ్రత మరియు దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు నాణ్యమైన వైద్యం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శివకుమారి, స్టాఫ్ నర్సు మంజుల, లలిత ఫార్మా సిస్టర్, ధరణి పీసీసీ, ఎం పి హెచ్ ఓ వెంకటరమణ, ఆశ నోడల్ ఆఫీసర్, ప్రభావతి,దేపా నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన శక్తి టీం బృందం

### శక్తి యాప్స్, పోక్సో చట్టం, సైబర్ క్రైమ్, మహిళల అత్యవసర నంబర్లపై అవగాహన కార్యక్రమం





**నంద్యాల క్రైం, జులై 22, (రిపబ్లిక్ న్యూస్):** మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రారంభించిన శక్తి యాప్ అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడుతుందని మంగళవారం సబ్ ఇన్స్పెక్టర్ ధనమ్మ శక్తి టీం మహిళా పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీనివాస్ సెంటర్ నందు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి 100, 112 ,1930 నంబర్లపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ యాప్ అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు తక్షణ సహాయం అందించేందుకు ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. అత్యవసర సమయంలో ఒకే బటన్ ప్రెస్ చేయగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం చేరుతుంది. ప్రమాదకర పరిస్థితుల్లో యాప్ ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయడం, కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో పాటు, అత్యవసర సేవలు అందించేందుకు ఇది ఎంతో మేలైన సాధనమని పేర్కొన్నారు. "ప్రతీ యువతి, మహిళా శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం చాలా అవసరం. అత్యవసర సమయంలో ఇది మన రక్షణకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని" మన భద్రత మన చేతుల్లోనే ఉంది" అని తెలియజేశారు.

## సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 22 (రిపబ్లిక్ న్యూస్)**
21వ రోజు జగ్గయ్యపేట నియోజకవర్గంలో పెనుగంచిప్రోలు మండలం, నవాబుపేట గ్రామంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు – ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని ఇంటింటికి తిరిగి మహిళలు, అవ్వా, తాతలతో మాట్లాడి, గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏడాది పాలనా కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని, మహిళా సంక్షేమానికి, రైతుల సంక్షేమానికి, యువత భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు నంబూరి వెంకటేశ్వరరావు, చెరువు ప్రెసిడెంట్ గింజుపల్లి వెంకటయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు చింతా వెంకటేశ్వర రావు (బుల్లి), జిల్లా రైతు సంఘం నాయకులు జామ ఆనందరావు, పెనుగంచిప్రోలు మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, నీటి సంఘం అధ్యక్షులు వడ్డే రవికుమార్, మాదినేని వెంకట్రావు, క్లస్టర్ అయిలపోగు వెంకటేశ్వరరావు యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## వీరులపాడు మండలం తాటిగుమ్మి గ్రామంలో విషాదం

**ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు ప్రతినిధి, జులై 22 (రిపబ్లిక్ న్యూస్)**ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం తాటిగుమ్మి గ్రామంలో విషాదం గ్రామానికి చెందిన నాగార్జున తిరుపతిరావు అనే వ్యక్తి వైరా కట్టలేరు మునేరులో పడి గల్లంతు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలం వద్దకు చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. చేపలు పట్టే తన తోటి మిత్రుల తో వైరా కట్టలేరు మునేరు వద్దకు చూడటానికి వెళ్లి ఫోన్ మాట్లాడుకుంటూ అకస్మాత్తుగా మునేరులో పడి గల్లంతయినట్లు గా ప్రాథమికంగా తెలిసిన సమాచారం.

# నారాయణఖేడ్ బీసీ బాలికల కాలేజ్ హాస్టల్ లో వార్డెన్ శారద కుమారుడు అరాచకం.

### బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో విద్యార్థినులను వేధిస్తున్న రాజేష్ చౌహాన్

### శారద హాస్టల్‌కు రాని సమయంలో తరచుగా హాస్టల్‌కి వచ్చి విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని విద్యార్థినుల ఆగ్రహం

### హాస్టల్లో పనిచేసే సిబ్బంది కూడా అనేక రకాలుగా దూషిస్తున్నారని విద్యార్థులు ఆవేదన

### కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై23రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లానారాయణఖేడ్ మున్సిపాలిటీ మంగళ పేట్ లోని గర్ల్స్ బిసి (గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, డిగ్రీ , పాలిటెక్నిక్ డిప్లమా విద్యార్థినిలు ఉండే)హాస్టల్ లో హాస్టల్ వార్డెన్ శారద కుమారుడు, (ర్యాకల్ చల్లగిద్ద తాండ రిటైర్డ్ టీచర్ కర్ర నెహ్రూ నాయక్) కుమారుడు నారాయణఖేడ్ 4వ వార్డ్ అధికార కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ కౌన్సిలర్ కర్ర రాజేష్ చౌహాన్ కామ పిచాచి వారి అమ్మ మరియు సిబ్బంది సహాయంతో విద్యార్థులను లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని విద్యార్థినిలు వారి తల్లిదండ్రులకు తెలియజేసి మంగళ పేట్ బీసీ హాస్టల్ నుండి ర్యాలీగా నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్లో సోమవారం 21/07/2025 రాత్రి ఫిర్యాదు చేశారు హాస్టల్ వార్డెన్ విధులకు రాకుండా వారి కుమారుడు వచ్చి విద్యార్థుల రూమ్ లోకి వెళ్లడం చేతులు వేయడం అసభ్యంగా తాకడం మరియు బూతు మాటలతో వారిని తిట్టడం చేసేవారన్నారు వారు స్థానిక ఎమ్మెల్యే అనుచరుడు అండదండలున్న పలుకుబడి ఉన్న వ్యక్తులం మీరు ఎక్కడికెళ్లిన ఏం చేయలేరు మేము చెప్పినట్టు వినండి లేదంటే మీకు వేరే వారితో లైంగిక సంబంధాలు ఉన్నాయని ప్రచారం చేస్తా అని బెదిరించి వారిని తీవ్ర



మానసిక వేదనకు ఇబ్బందులకు గురి చేస్తున్నాడు అన్నారు గతంలో కూడా హాస్టల్ వార్డెన్ శారద శంకరంపేట లో గర్ల్స్ హాస్టల్ లో ఉన్న రోజుల్లో ఒక విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది అయినా కూడా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు ఇప్పుడు తల్లి కుమారుడి తీరు అస్సలు మారలేదు నారాయణఖేడ్ లో గర్ల్స్ హాస్టల్ లో వివిధ జిల్లాలకు చెందిన పాలిటెక్నిక్ డిప్లమా విద్యార్థులు ఉన్నారు వారికి వారి తల్లిదండ్రులు విద్యార్థులను చదువు మనిపించే ఆలోచనలో ఉన్నట్టు విద్యార్థులు తెలియజేసినారు ఎంతో ఇబ్బంది ఉన్న తల్లిదండ్రులకు చెప్పుకోలేక మనోవేదనకు




గురవుతున్నామన్నారు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారు స్పందించి చర్యలు తీసుకుని వెంటనే వారిని సస్పెండ్ చేయాలని కోరుతున్నాం రాజేష్ నాయక్ పై ఫోక్సో చట్టం కింద అరెస్టు చేసి విద్యార్థులకు న్యాయం చేయవలసిందిగా నారాయణఖేడ్ ప్రజలు కోరుతున్నారు

# కుప్పంలో దళితులపై దాడులు పెరుగుతున్నాయి

## సంబంధిచిన అధికారులు నాకు న్యాయం చేయాలంటూ బాధితుడు రవికుమార్

**(రిపబ్లిక్ న్యూస్) రామకుప్పం జూలై 22**
అందరికీ నమస్కారములు నా పేరు రవి కుమార్ మా ఊరు బోయినపల్లి గ్రామం రామకుప్పం,మండలం నేను దళిత కుటుంబం నికి చెందిన వాడిని అయ్యా విషయందౌర్జన్యంగా తమ పొలాన్ని ట్రాక్టర్లతో దున్నుతున్న వారిని అడ్డుకోవడంతో మా ఇంట్లో చొరబడి మాపైదాడి చేశారంటూ రైతు ఆవేదన..

– రామకుప్పం మండలం బంధార్లపల్లి పంచాయతీ బోయినపల్లి గ్రామానికి చెందిన రవికుమార్ అన్నే రైతుకు సంబంధించిన పొలం పక్కనే ఉన్న పొలం వారికి సరిహద్దు విషయమై తరచూ గొడవలు కావడంతో గతంలో కోర్టును ఆశ్రయించడం జరిగిందని



రవికుమార్ తెలిపారు.

ఇదిలా ఉండగా పక్క గ్రామానికి బగ్గుల నాతం చెందిన పక్క పొలం వారు



మంజునాథ్ నాయుడు రాఘవేంద్ర నాయుడు మరియు వారి కుటుంబ సభ్యులు తో కలిసి ట్రేటర్ ద్వారా దౌర్జన్యంగా కొందరుని వెంటబెట్టుకొని పొలం దున్నుతుంటే. వారిని అడ్డుకొని కోర్టులో ఉన్న పొలంలోకి ట్రాక్టర్ల ద్వారా వచ్చి ఎలా దున్నుతావు అంటూ నిలదీయడంతో. వారు ఒక్కసారి దాడులు చేశారంట తెలిపాడు.. వారు దాడులకు దిగడంతో మొబైల్ ఫోన్లో వీడియో తీస్తున్న తమ తల్లి పద్మ మరియు కుటుంబ సభ్యులపై కూడా



దాడి చేసి మొబైల్ ఫోన్లో లాక్కోవడం జరిగిందని రవికుమార్ తెలిపాడు.
ఈ విషయమై రామగుప్పం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని అనంతరం తమకు తమ తల్లి పద్మా కి గాయాలు కావడంతో కుప్పం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ అధికారులు స్పందించి తమ వద్ద నుండి దౌర్జన్యంగా లాక్కున్న మొబైల్ ఫోన్లను తమకు ఇప్పించి తమకు న్యాయం చేయాలన కోరారు...

# వైభవంగా శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి కళ్యాణోత్సవం







**రామసముద్రం( రిపబ్లిక్ న్యూస్ )జూలై 22**
రామసముద్రం మండలం దిగుపేటలో వెలసి ఉన్న శ్రీ చంద్ర శేఖర స్వామి ఆలయంలో మంగళవారం రాత్రి శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణోత్సవం ఆడికృతిక ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. ఆలయ అర్చకులు దేవాలయాన్ని ముస్తాబు చేసి రకరకాల పుష్పాలతో,విద్యుత్ దీపాలతో అలంకరించారు.మాంగల్యధారణ,తలంబ్రాల సమర్పణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థ,ప్రసాదాలు పంపిణీ,అన్నదానం చేశారు. భక్తులు పెద్ద ఎత్తున వచ్చి స్వామి అమ్మవార్లను దర్శించు కున్నారు.

## మెటపల్లి క్లబ్ శాశ్వత సభ్యుల వారసులు కలెక్టర్ కి వినతి





**మెట్టుపల్లి జులై 22(రిపబ్లిక్ న్యూస్)**మెటపల్లి క్లబ్ శాశ్వత సభ్యుల వారసులు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం జగిత్యాల జిల్లా కలెక్టర్ ని కలిసి మెటపల్లి క్లబ్ అక్రమ రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది కొంతమంది సిండికేట్ గా ఏర్పడి క్లబ్ ఏరియాలో ఒక గజానికి ఉన్న ధర కన్నా తక్కువ ధరకు విక్రయించినట్లు చూపించి మిగతా డబ్బును పంచుకోవడం జరిగింది చనిపోయిన సభ్యునికి 30000 అంటూ ప్రజెంట్ ఉన్న సభ్యునికి లక్ష రూపాయలు అంటూ ఇవ్వడానికి సిండికేట్ సభ్యులు నిర్ణయించడం జరిగింది తక్షణమే ఆ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని శాశ్వత సభ్యుల వారసులముగా కలెక్టర్ ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో దొంతుల వెంకటేశ్వర్లు కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి బర్ల అర్జున్ వన్నెల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్య శక్తితో నూతన భారత్ వైపు







## ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ

**అనంతపురం, కల్చరల్ జులై 22 (రిపబ్లిక్ న్యూస్ )**
న్యూఢిల్లీలోని భారత్ మండపం నందు స్కిల్ ఇండియా మిషన్ 10వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన భారత్ స్కిల్ ఎన్ ఎక్స్ టి 2025 కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో గర్వంగా, స్ఫూర్తిదాయకంగా అనిపించిందని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ స్వతంత్ర మంత్రి జయంత్ చౌదరి, కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద, కేంద్ర ఈశాన్య ప్రాంత విద్య మరియు అభివృద్ధి సహాయ మంత్రి సుకాంత మజుందార్,



ఫ్రాన్స్ రాయబారి థియెరి మాథూ, రాజ్యసభ సభ్యులు విక్రమ్‌జిత్ సింగ్ సహ్నీ, ఐటీ రంగానికి చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. యువతను శిక్షణతో శక్తివంతులుగా తీర్చిదిద్దే కార్యక్రమాలలో ఒక భాగంగా నిలవడం గర్వకారణమన్నారు. గత పదేళ్లుగా స్కిల్ ఇండియా మిషన్ లక్షలాది యువతకు నైపుణ్యాలు అందించి, ఉద్యోగ అవకాశాలను పెంచి, ఆత్మనిర్భర భారత్ దిశగా ముందుకు నడిపిందన్నారు. ఈ కార్యక్రమంలో వికసిత్ భారత్ 2047 దిశగా మరిన్ని కీలక ప్రణాళికలు ప్రారంభించ బడ్డాయన్నారు. దేశం మొత్తంగా యువత శక్తిని నైపుణ్యంగా మలిచి, ఉపాధి కల్పన, ఆవిష్కరణలు, పరిశ్రమల భాగస్వామ్యాలు, అప్రెంటిషిప్ ప్రోగ్రాములు, గ్రామస్థాయి నుండి గ్లోబల్ స్థాయికి ఎదిగిన విజయగాథలు ఈ కార్యక్రమంలో ప్రదర్శించబడ్డాయన్నారు. ఈ ఉద్యమం కేవలం శిక్షణ కాదు %-% ఇది భవిష్యత్ భారతానికి పునాదనీ యువతకు నైపుణ్యం కల్పించడమే దేశాభివృద్ధికి బలమైన ఆయుధం. నైపుణ్యం కలిగిన యువతే నూతన భారత నిర్మాణానికి ముఖ్య ఆధారమని ఎంపీ తెలిపారు.

# యువత క్రిడల పైన దృష్టి సారించాలి..

## ఇబ్రహింపట్నం ఎస్ ఐ అనిల్

**ఇబ్రహీంపట్నం, జులై 22:(రిపబ్లిక్ న్యూస్)**
యువత క్రిడల పైన దృష్టి సారించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం ఎస్ ఐ అనిల్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డ్రగ్స్ పై అవగాహన సదస్సు ను ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ ఐ అనిల్ యువకులకు వాలీబాల్ టోర్నమెంట్



నిర్వహించారు. ఈసందర్భంగా యువతను ఉదేశించి మాట్లాడుతు యువత చెడు అలవాట్లకు బానిస అవకుండా క్రీడలపై ఆసక్తి చూపించి భవిష్యత్ లో ఉన్నత లక్షలను చేరాలన్నారు. ఈకార్యక్రమంలో పోలిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీగురుకులాల వరుస ఘటనలపై స్పందించిన

## - బిజెపి సీనియర్ నాయకురాలు జ్యోతి పండాల్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై23రిపబ్లిక్ న్యూస్**
గత సంవత్సరం న్యాల్కల్ మండల్ గురుకుల పాఠశాలలో విద్యార్థినులు అస్వస్థతకు గురి అయితే గోడలకు పెయింట్ వేయడం వల్ల అమ్మాయిలకి అస్వస్థత జరిగింది అని బీఆర్ఎస్ వాళ్లు చెప్పడం జరిగింది. మరి అదే గురుకుల పాఠశాలలో మళ్లీ అమ్మాయిలు ఇప్పుడు ఎందుకు స్వస్థతకు గురికావడం జరిగిందో కారణం చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేని మరియు కాంగ్రెస్ లీడర్ని జ్యోతి పండాల్ ప్రశ్నించడం జరిగింది. మన నియోజకవర్గంలో ఎక్కడ ఏం జరుగుతుందో కూడా తెలియకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యే మరియు కాంగ్రెస్ లీడర్స్ గాడ నిద్రలో ఉండడం చాలా చాలా బాధాకరమైన విషయము. ఈ పరిస్థితి మన జహీరాబాద్ నియోజకవర్గం లోనే కాకుండా రాష్ట్రంలో కూడా ఇదే పరిస్థితి నెలకొవడం చాలా చాలా బాధాకరమైన విషయము. గురుకులాలలో వసతులు బాగా లేకపోవడం, కలుషిత ఆహారము, ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయో కూడా తెలుసుకోకుండా కాంగ్రెస్ వాళ్లు చోద్యం చూడడము చాలా సోచినీయంగా ఉంది. మన జహీరాబాద్ నియోజకవర్గంలో రంజోల్ గురుకుల పాఠశాలలో కూడా ఇలాగే ఒక అమ్మాయి ఆత్మహత్య చేసుకోవడం చాలా సంచలనం సృష్టించింది, అలాగే బూచనేల్లి మైనార్టీ గర్ల్స్ హాస్టల్లో కూడా ఒక అమ్మాయి కింద పడిపోయి చనిపోయింది అని చెప్పడం జరిగింది కానీ నేను వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించినప్పుడు, గురుకుల పాఠశాల వార్డెన్ పొంతన లేని సమాధానాలు చెప్పారని తల్లిదండ్రులు వాపోయారు మరియు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ కి వెళ్లిన మాజీ చైర్మన్ గారు బిజెపి వాళ్ళ దగ్గరికి వెళ్లారు అందుకనే మీకు మా కాంగ్రెస్ లీడర్స్ ఎవరు సహాయం చేయడానికి ముందుకు రావడం లేదు అని చెప్పడం చాలా నీచమైన ఆలోచనగా



భావించాల్సి వస్తుంది, అలాగే ఇప్పుడు నాల్కల్ కస్తూర్బా గురుకుల పాఠశాలలో ప్రతి సంవత్సరం ఇలా అస్వస్థకు గురి అవ్వడం చూస్తుంటే పరిస్థితులు ఎంతగా దిగజారిపోయాయి అనేది చాలా స్పష్టంగా అర్థం అవుతున్నది అని జ్యోతి పండాల్ మండిపడ్డారు. కాంగ్రెస్ లో ఉన్న లీడర్స్ కి గురుకుల పాఠశాల పైన శ్రద్ధ పెట్టి తనిఖీ చేయడం చేతనవ్వడం లేదు, గురుకుల పాఠశాలలో అమ్మాయిలకి అన్యాయం జరుగుతే వారి తరఫున ఉండి పోరాడుతుంటే కాంగ్రెసోళ్ళకి జీర్ణం అవడం లేదు. దీన్నిబట్టి చూస్తుంటే నాకు ఒక విషయం చాలా స్పష్టంగా ఏం అర్థమవుతున్నది అంటే మన జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలకి కాంగ్రెస్ వాళ్ళు ఎలాంటి సేవ చేయరు సేవ చేయాలనుకున్న వాళ్ళకి చేయనివ్వరు. మన జహీరాబాద్ నియోజకవర్గంలో మేము పెద్ద లీడర్స్ అని చెప్పుకొని పదిమందిని వెంట వేసుకొని తిరిగే లీడర్స్ 24 గంటలు పెళ్లిళ్ల పేరంటాలకి, షాపింగ్ మాల్స్, హాస్పిటల్స్, సలూన్స్, బేకరీలు, చాయి పాయింట్స్, బార్ అండ్ రెస్టారెంట్స్ లను ఓపెనింగ్ చేసే కార్యక్రమాల పైన చూపించే శ్రద్ధ మన నియోజకవర్గ ప్రజల పైన ఏమాత్రం చిత్తశుద్ధి కనిపించడం లేదని ఈ సంఘటనలు చూస్తే చాలా స్పష్టంగా అర్థమవుతుంది అని చెప్పడానికి చాలా సిగ్గు పడుతున్నాను. ఇక కాంగ్రెస్ లో ఉన్న లీడర్స్ నాలుగు గ్రూపులుగా విడిపోయి నాలుగు ఆఫీసులని పెట్టుకొని ఎవరికీ తోచినట్టుగా వాళ్ళు రాజకీయం చేసుకుంటే అటు వారి కార్యకర్తల్లో, ప్రజల్లో మరియు అధికారుల్లో చాలా గందరగోళం నెలకొన్న పరిస్థితి కనిపిస్తున్నది ఎందుకంటే అధికారులకు గానీ ప్రజలకు గాని కార్యకర్తలకు గానీ ఏ గ్రూప్ లీడర్ దగ్గరికి వెళ్ళాలో తెలియక అయోమయ పరిస్థితిలో ఉన్నారు. అధికారులకి ప్రజలకి వారి కార్యకర్తలకే కాకుండా నాకు కూడా ఏ లీడర్ ని ప్రశ్నించాలో అర్థం కాని అయోమయ పరిస్థితిలో ఉన్నాను ఎందుకంటే నేను పదో తరగతి కూడా చదువుకోలేదు మరియు నాకు ఇలాంటి విషయాలు గురించి అవగాహన లేదు కాబట్టి కాంగ్రెస్ వాళ్లు ఇప్పటికైనా ఒక పత్రిక ప్రకటన విడుదల చేసి జహీరాబాద్ నియోజకవర్గానికి ఎవరు బాధ్యత వహిస్తున్నారో ఇప్పటికైనా తెలియజేస్తే ప్రజలకి వారి కార్యకర్తలకి అధికారులకి మరి ముఖ్యంగా నాకు కూడా ఒక స్పష్టత వస్తుంది అని తెలియజేసుకుంటున్నాను. అధికారంలో ఉన్న కాంగ్రెస్ వాళ్లు ఒక స్పష్టతకు వచ్చి జహీరాబాద్ నియోజకవర్గానికి ఎవరైతే బాధ్యత వహిస్తారో వారు మన జహీరాబాద్ నియోజకవర్గంలో ఉన్న గురుకుల పాఠశాలలని తనిఖీ చేయాలని లేని పక్షంలో అమ్మాయిల గురుకుల పాఠశాలల పైన గట్టిగా పోరాడాల్సి వస్తుంది అని కాంగ్రెస్ లీడర్స్ కి తెలియజేసుకుంటున్నాను.

# నందీశ్వర స్వామికి ప్రదోష కాల విశేషాభిషేకం

## - సుగంధ ద్రవ్యాలతో శాస్త్రోక్తంగా పూజలు

## - నందీశ్వర అభిషేకాన్ని తిలకించిన వేలాది భక్తులు





**మహానంది, జూలై 22,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో కొలువైన శ్రీ నందీశ్వర స్వామి వారికి ఆషాఢ బహుళ త్రయోదశి, మహాప్రదోషం(నందిప్రదోషం) సందర్భంగా పురస్కరించుకొని మంగళవారం ప్రదోష కాలంలో అభిషేక పూజలు నిర్వహించారు. ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని, సుబ్బారెడ్డి, అర్చకులు రఘుశర్మ, జనార్ధన శర్మ,అర్చకులు ముందుగా పీఠార్చన, ద్రవ్య పూజలు జరిపారు. అనంతరం నందీశ్వర స్వామికి సుగంధ ద్రవ్యాలతో, గంధం, చందనం, పంచామృతం, గంగాజలం, సుగంధ పరిమళ ద్రవ్యాలతో పాటు జలాభిషేకం, పాలాభిషేకం, సుగంధ ద్రవ్యాభిషేకం పూజలు జరిపారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు ఆర్జిత సేవా టికెట్ల ద్వారా నందీశ్వర అభిషేకం పూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన వేలాది మంది భక్తులు భక్తులు నందీశ్వర అభిషేకం తిలకించి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

